# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 3 సంచిక : 59 ఎడిటర్: యం.డి. ఎజాసోద్దిన్ 7-03 - 2025 పేజీలు : 12


# మెట్రో రైలివ్వండి

**ఏపీకి సహకరిస్తున్నారంటూ కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కి ధన్యవాదాలు తెలిపిన చంద్రబాబు**

**మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదమయ్యాయని వెల్లడి**

**సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి చర్చించినట్లు వెల్లడి**



మార్చి, 06,
కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీలో కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి... కేంద్రమంత్రితో చర్చించారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి, పట్టణాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి ఈ ప్రాజెక్టులు కీలకమైనవని అన్నారు. ఈ ప్రాజెక్టులను వెంటనే ఆమోదించి, ఆర్థిక సాయం అందించండి. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, పట్టణీకరణ సవాళ్లను పరిష్కరించడంలో ఈ ప్రాజెక్టుల ప్రాముఖ్యతను వివరిస్తూ ఒక నోట్‌ను కేంద్రమంత్రికి సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్ర విభజనకు ముందు హైదరాబాద్ మెట్రో రైలు ఆమోదించారు. విశాఖపట్నం, విజయవాడ ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. కీలక పారిశ్రామిక కేంద్రమైన విశాఖపట్నంలో రోజురోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతోందని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తికానుందున, అప్పట్లోగా మెట్రో కారిడార్‌ను జాతీయ రహదారులతో అనుసంధానించడం చాలా ముఖ్యమని తెలిపారు. మొదటి దశలో ప్రధాన పట్టణ కేంద్రాలను అనుసంధానించడం లక్ష్యమని పేర్కొన్నారు. విమానాశ్రయం వరకు విస్తరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. రాజధాని అమరావతికి గేట్ వేగా విజయవాడ మెట్రో వ్యవస్థ ఏర్పాటుతో ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేయాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. విజయవాడ పరిసరాల్లో ఆర్థికవృద్ధికి తోడ్పడటానికి ఇది చాలా అవసరమన్నారు.

# అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

**బాధ్యతగా ఎపికి సహకారం అందిస్తున్నాం**

**బడ్జెట్‌పై దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నాం**

**మీడియాతో కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్**

**విశాఖపట్నం,మార్చి, 06,**
భారత్‌పై అమెరికా సుంకాల మోతపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. సుంకాల విషయమై చర్చలకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రులతో ఆయన చర్చలు జరుపుతున్నారని చెప్పారు. భారత్ ఎగుమతుల విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చర్చలు ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, వ్యాపార సంఘాల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. ఆర్థిక వేత్తలు, వివిధ వర్గాల మేధావులతో కేంద్ర బడ్జెట్‌పై విశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. మిగతా 2లో...




# వైరం నిజమే

**ఎన్టీఆర్ దగ్గర ఇద్దరమూ తర్ఫీదు పొందాం**

**ఎన్టీఆర్ ఆదేశాలను తప్పకుండ పాటించేవాళ్లం**

**దగ్గుబాటిలో ఇంతటి డెప్త్ ఉందనుకోలేదు**

**ప్రపంచచరిత్ర పుస్తకావిష్కరణలో సిఎం చంద్రబాబు**



విశాఖపట్నం,మార్చి, 06, :- మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రపంచతత్వం, నాయకత్వంపై అధ్యయనం చేసి పుస్తకం రాశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రతి అంశాన్ని లోతుగా విశ్లేషిస్తారని. మిగతాది 2లో...

# బ్యాంకింగ్ వ్యవస్థలోకి 1.9 లక్షల కోట్లు తేనున్న ఆర్బీఐ

**బ్యాంకింగ్ వ్యవస్థలోకి నిధులు జొప్పించేందుకు ఆర్బీఐ చర్యలు**

**ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ ద్వారా ప్రభుత్వ సెక్యూరిటీల కొనుగోలు**

దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలోకి భారీగా నిధులను జొప్పించేందుకు ఆర్బీఐ మరోసారి చర్యలు ప్రకటించింది. ఏ విధంగా బ్యాంకింగ్ వ్యవస్థలకు నిధులు అందుబాటులోకి తీసుకొస్తామనే ప్రక్రియను వెల్లడించిందిమిగతాది 2లో...




# బదిలీ షేర్లపై స్టే విధించండి

**అక్రమంగా షేర్లను బదిలీ చేసుకున్నారు**

**విజయమ్మ, షర్మిల షేర్ల బదిలీపై**

**హైదరాబాద్ ట్రైబ్యునల్‌లో జగన్ పిటిషన్**

**విచారణ ఎప్రిల్ 3కు వాయిదా**




# ఎమ్మెల్సీగా నాగబాబు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది జనసేన ఎమ్మెల్యేల సంతకాలు

**ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లకు ఎన్నికలు**

**జనసేన నుంచి నాగబాబుకు చాన్స్**

**నాగబాబు నామినేషన్ పత్రాలు సిద్ధం చేస్తున్న జనసేన వర్గాలు**




# క్యూఆర్ కోడ్ తో రేషన్ కార్డులు

**గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసింది: నాదెండ్ల మనోహర్**

**అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు**

**మంత్రి నాదెండ్ల సమాధానం**

**గత ఐదేళ్లలో 76,854 మెట్రిక్ టన్నుల బియ్యం**

**సీజ్ చేశారని వెల్లడి**

**కూటమి ప్రభుత్వం వచ్చిన ఆర్నెల్లలోనే**

**60 వేల మెట్రిక్ టన్నులు సీజ్ చేశారని వివరణ**




# వర్సిటీల్లో ఖాళీలు వాస్తవమే... ఈ ఏడాదే భర్తీ చేస్తాం

**: మండలిలో నారా లోకేశ్**

**శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు లోకేశ్ సమాధానం**

**వర్సిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి**

**3,282 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరణ**



అమరావతి, మార్చి, 06,
విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సాంకేతిక విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య, ఉద్యోగుల వివరాలు, ఖాళీల భర్తీ, యూనివర్సిటీల అభివృద్ధిపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. మిగతా 2లో...

# ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

**రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం న్యాయపరమైన చిక్కులు లేకుండా మెరుగులు దిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశాలు**

హైదరాబాద్,మార్చి, 06,
ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ముసాయిదా బిల్లుకు న్యాయపరమైన చిక్కులు లేకుండా తుది మెరుగులు దిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సమావేశాల నిర్వహణ, ఆ సమావేశాల్లో ప్రవేశపెట్టాల్సిన బిల్లులపై కూడా ఈ మంత్రివర్గ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డుకు సంబంధించి ఎండోమెంట్ సవరణ బిల్లుపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది.



# క్యూఆర్ కోడ్ తో రేషన్ కార్డులు

శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆహారం, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో 76,854 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేస్తే..... కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేసిందని చెప్పారు. అంతేకాకుండా వారిపై క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ ఉపయోగించడం జరిగిందని తెలిపారు.

"రాష్ట్రంలో 2019-2024 మధ్య పౌరసరఫరాల దాడులలో 76,854 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ అరెస్ట్ అయిన వారి సంఖ్య 9,664 మంది. ఇందులో 148 మందిని రెండుసార్లు కంటే ఎక్కువ పర్యాయాలు అరెస్ట్ చేశారు. వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు జిల్లా సెషన్స్ కోర్టు ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయి. బియ్యంతో పాటు 512 వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. కాకినాడలో 50 వేల మెట్రిక్ టన్నులు బియ్యం జప్తు చేశారు. ఇందులో 25 వేల 386 మెట్రిక్ టన్నులు పీడీఎస్ బియ్యంగా గుర్తించారు. 13 సంస్థలపై కేసు నమోదైంది. క్షేత్రస్థాయిలో ఇప్పటికీ రేషన్ బియ్యం కోసం ఎదురుచూసే వాళ్లు ఉన్నారు. త్వరలో క్యూఆర్ కోడ్ తో కొత్త రేషన్ కార్డులు అందిస్తాం" అని నాదెండ్ల వివరించారు.

## వర్సిటీల్లో ఖాళీలు వాస్తవమే... ఈ ఏడాదే భర్తీ చేస్తాం: మండలిలో లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)యూనివర్సిటీల్లో ఖాళీలు ఉన్నమాట వాస్తవమేనని తెలిపారు. ఈ ఏడాది ఖాళీలన్నీ భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. వన్ మ్యాన్ కమిషన్ రిపోర్ట్ వచ్చిన వెంటనే ఆ ప్రక్రియ కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. "ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ విషయానికి వస్తే పరిశ్రమ నిపుణులతో ప్రాక్టీషనర్స్ పాఠాలు చెబితే బాగుంటుందని భావిస్తున్నాం. అక్రిడేషన్, క్వాలిటీ అస్యూరెన్స్ కూడా చాలా అవసరం. అది కూడా తీసుకువస్తున్నాం. ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్, కెపాసిటీ బిల్డింగ్, వారికి కావాల్సిన ఇంటర్నేషనల్ ఎక్స్ పోజర్ విజిట్ వంటివన్నీ ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. డిజిటల్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ చేస్తాం. బడ్జెట్ లో కూడా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసేందుకు రూ.2వేల కోట్లు కేటాయించడం జరిగింది. మౌలికవసతులు, పరిశోధనల కోసం ఆ నిధులను ఖర్చుపెడతాం. కేంద్ర కూడా అనేక కార్యక్రమాల కింద విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయిస్తోంది. వాటిని జతపరచి కార్యక్రమాలు చేపడతాం. విశ్వవిద్యాలయాల్లో నియామకాల అంశం కూడా కోర్టులో ఉంది. దీనిపై ఏజీతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. విశ్వవిద్యాలయాల్లో 4,330 శాంక్షన్ పోస్టులు ఉంటే కేవలం 1,048 పోస్టులు భర్తీ చేశారు. 3,282 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేస్తాం.

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్స్ లో ఏపీ 9వ స్థానంలో ఉంది. 3 వ స్థానానికి తీసుకురావాలనేది లక్ష్యం. క్యూఎస్ ర్యాంకింగ్ లో టాప్-100లో ఒక ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం" అని అన్నారు.

## ఎమ్మెల్సీగా నాగబాబు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది జనసేన ఎమ్మెల్యేల సంతకాలు

అమరావతి, మార్చి, 06,

ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లకు ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఇటీవలే నోటిఫికేషన్ వచ్చింది. జనసేన పార్టీ నుంచి నాగబాబుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో, ఎమ్మెల్సీగా నాగబాబు నామినేషన్ కు అవసరమైన పత్రాలను జనసేన వర్గాలు సిద్ధం చేస్తున్నాయి. తాజాగా, ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది జనసేన ఎమ్మెల్యేలు సంతకాలు చేశారు. సంతకాలు చేసిన వారిలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, పంతం నానాజీ, లోకం నాగమాధవి, ఆరణి శ్రీనివాసులు, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, అరవ శ్రీధర్, బత్తుల బలరామకృష్ణ ఉన్నారు.

## బ్యాంకింగ్ వ్యవస్థలోకి 1.9 లక్షల కోట్లు తేనున్న ఆర్బీఐ

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగ మార్కెట్ కార్యక్రమాల ద్వారా సెక్యూరిటీల కొనుగోలు, డాలర్, రూపాయి స్వాప్ వంటి చర్యల ద్వారా నెల రోజుల్లో మొత్తం రూ.1.9 లక్షల కోట్లు బ్యాంకులకు అందుబాటులోకి తీసుకురావాలని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నిర్ణయించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 28న పది బిలియన్ డాలర్లకు సమానమైన డాలర్ %-% రుపాయి స్వాప్ వేలాన్ని నిర్వహించిన ఆర్బీఐ .. లిక్విడిటీని మరింత పెంచాలని మరోసారి చర్యలు తీసుకుంది. ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్ ద్వారా మొత్తం రూ.1 లక్ష కోట్లకు సమానమైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేస్తామని ఆర్బీఐ ప్రకటించింది. రూ.50వేల కోట్ల చొప్పున రెండుసార్లుగా మార్చి 12, మార్చి 18 తేదీల్లో ఈ సెక్యూరిటీస్ కొనుగోళ్ల ప్రక్రియను చేపట్టనున్నట్లు వెల్లడించింది. దీంతో పాటు మార్చి 24న మరో పది బిలియన్ డాలర్ల యూఎస్డీ, ఐఎన్ఆర్ బై, సెల్ స్వాప్ వేలాన్ని కూడా నిర్వహించనుంది. నగదు లభ్యతను ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఆర్బీఐ తెలిపారు.

## మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలు 200కు పెంపు




అమరావతి, మార్చి, 06,

మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలు 200కు పెంచినట్టు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ ఏడాది జనవరిలో 161 సేవలతో ప్రారంభించిన 'మనమిత్ర' అనతి కాలంలోనే 200 సేవలు అందించే అద్భుతమైన మైలురాయి సాధించిందన్నారు. ఏపీలో డిజిటల్ గవర్నెన్స్ శక్తికి ఇదో నిదర్శనమని చెప్పారు. పౌర సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడం, సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజలకు సౌలభ్యం, పారదర్శకతను పెంచుతుందని అభిప్రాయపడ్డారు. సామాన్యుల ప్రయోజనం కోసం పౌర, కేంద్రీకృత సేవలను తాము విస్తరిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. మన మిత్ర కోసం 955 2300 009కు సందేశం పంపాలని సూచించారు.

-------------

## అసెంబ్లీలో నిలదీస్తారనే భయంలో జగన్: ఆది

అమరావతి, మార్చి, 06, జగమంతా ఈ జగములో చేయనన్ని తప్పులు వైకాపా అధినేత జగన్ చేశారని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి విమర్శించారు. తన తప్పులను అసెంబ్లీలో ప్రశ్నిస్తారనే భయంతోనే జగన్ అసెంబ్లీకి రాకుండా తప్పించుకొని తిరుగుతున్నారని ఆరోపించారు. రాష్ట్రం బాగు కోసం జగన్ అసెంబ్లీకి రావాలని ఆదినారాయణరెడ్డి ఆహ్వానించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్ర స్థాయిలో ఖండించారు. జనసేన 21 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాల్లో పోటీ చేసి ఘన విజయం సాధించిందని, వైకాపా 175 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తే కేవలం 11 సీట్లు మాత్రమే గెలిచిందని గుర్తు చేశారు.

# అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏపీకి కేంద్రంతో ముడిపడిన ప్రతి ప్రాజెక్టుకు ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నట్టు పునరుద్ఘాటించారు. విశాఖ ఉక్కు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. 'ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుంది. మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత ఆమోదం ఉంటుందన్నారు. ముఖ్యమైన అభిప్రాయాలు, సూచనలొస్తే సవరణలు చేసి బడ్జెట్‌ను ఆమోదిస్తాం. ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. జల్‌జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగునీరు అందిస్తున్నాం. మనం ఉపయోగించుకున్న వాటికే పన్ను చెల్లిస్తాం. కారు కొంటే దానిపైనే పన్ను చెల్లిస్తాం.. కొనని వారు చెల్లించరు. రోడ్డు వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారు. ప్రజలు పన్నులు చెల్లిస్తేనే రహదారులు నిర్మించగలిగేది' అని ఆర్థిక మంత్రి వివరించారు.కేంద్ర ప్రభుత్వంగా కాదు.. మా బాధ్యతగా ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందిస్తున్నాం అని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్..అన్నారు.. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత దేశ వ్యాప్తంగా చర్చలు నిర్వహిస్తున్నాం. మొదట ముంబైలో.. రెండో చర్చ విశాఖ లో నిర్వహించాం అన్నారు.. విశాఖలో బ్జడెట్ పై వివిధ వర్గాల ప్రజలను కలిసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నాం అన్నారు.. ఇక, పోలవరం ప్రాజెక్ట్ కి అధిక ప్రాధాన్యత ఇచ్చాం.. కేంద్ర ప్రభుత్వంగా కాదు, మా బాధ్యతగా సహకారం అందిస్తున్నాం అన్నారు.. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ కు ఎక్కువ మొత్తం కేటాయించాం.. స్టీల్ ఎ÷-లాంట్ ను పునరాభివృద్ధి చేయడానికి 11 వేల కోట్ల సహకారం అందిస్తున్నాం.. పారిశ్రామిక కారిడార్ కు.. కేంద్ర ప్రభుత్వం నుంచి అమరావతి రాజధానికి కూడా సహకారం అందిస్తున్నాం. కేంద్రం, రాష్ట్రం కలిసి చేస్తున్న అన్ని ప్రాజెక్టులకు లోటు లేకుండా కేటాయింపులు చేస్తున్నాం అన్నారు. అయితే, సాంకేతిక సమస్యలు వలన పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందన్నారు నిర్మలా సీతారామన్.. విభజన సమయంలో పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చాము. ఖచ్చితంగా పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తాం. అది జాతీయ ప్రాజెక్ట్ అని స్పష్టం చేశారు.. ఇక, 12 లక్షలు వరకు టాక్స్ కట్టే అవకాశం లేకుండా వెసులుబాటు ఇచ్చాము. సర్వీస్ సెక్టార్ లో నిర్దిష్టమైన ఆదాయం వస్తుంది. ఇతర దేశాలు తరహాలో మన దేశం అభివృద్ధి చెందాలి అంటే ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచించారు.. మరోవైపు.. నేను పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో నివసించి అక్కడ నీటి కష్టాలు అనుభవించాను. జల్ జీవన్ మిషన్ ద్వారా నేరుగా ఇంటికి మంచినీరు ఇచ్చే బృహత్తర ప్రాజెక్టును చేపడుతున్నాము. ఆత్మ నిర్బర్ భారత్, మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలు చేపట్టకపోతే వినాయక చవితికి విగ్రహం తయారుచేసే మట్టిని కూడా ఇతర దేశాలు నుంచి తెచ్చుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.. విశాఖకు సమీపంలో ఫార్మా రంగం అభివృద్ధికి బల్క్ డ్రాగ్ పరిశ్రమలు విస్తృత పరిచామని వెల్లడించారు..మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో సుంకాలు పెరిగే అవకాశం ఉందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లి అక్కడ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు. అమెరికా సుంకాల పెంపు ప్రభావం మన దేశ ఆర్థిక స్థితి మీద పడుతుందన్నారు.. నూతన పద్ధతులు ద్వారా ఆదాయపను చెల్లింపు విధానం అనేది పన్ను చెల్లింపుదారులకు సులభతరమైన మార్గంగా చేశామని తెలిపారు.. మూడు కోట్ల మంది మాత్రమే పన్ను చెల్లిస్తున్నారు.. కొత్త పన్ను వెసులుబాటు ద్వారా ఈ సంఖ్య మరింత తగ్గుతుందని ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

# వైరం నిజమే






ఆయన పుస్తకం రాస్తారని ఎప్పుడూ అనుకోలేదని.. వెంకటేశ్వరరావులో ఇంత డెప్త్ ఉందని తెలియదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలోని గీతం యూనివర్సిటీలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సీఎం చంద్రబాబు , మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి,ఎంపి శ్రీభరత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దగ్గుబాటి వెంకటేశ్వరరావు తమ కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి అని, వెంకటేశ్వరరావు నా తోడల్లుడు. ఎన్టీఆర్ వద్ద ఇద్దరం అన్నీ నేర్చుకున్నాం. ఆయన పుస్తకం రాస్తారని నేనెప్పుడూ అనుకోలేదు. రచయిత కానటువంటి రచయిత వెంకటేశ్వరరావు. ఎవరూ చేయని సాహసాన్ని ఆయన చేశారు. ప్రపంచ చరిత్రలో ఆది నుంచి ఇప్పటి వరకు మొత్తం వివరాలను పుస్తకంలో పొందు పరిచారు. ఎన్టీఆర్ అప్పజెప్పిన బాధ్యతలు నెరవేర్చేవాళ్లమి చెప్పారు. ఎన్ని కష్టాలున్నా సంతోషంగా కనిపిస్తారు. కలిసి 40 ఏళ్లు ఉన్నామని.. ఆయనలో ఇంత డెప్త్ ఉందని.. పుస్తకం రాస్తారని ఎప్పుడూ ఊహించలేదని అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఒక డాక్టరని.. ఆయన లైఫ్‌ను చాలా బాగా గడుపుతారని, ఆయన డాక్టర్ ప్రాక్టీస్ చేయకుండా సినిమాలు తీశారని.. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, మంత్రిగా పనిచేశారని, ఒకసారి లోక్ సభ, మరోకసారి రాజ్యసభ మెంబర్‌గా ఉన్నారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇప్పటి వరకు ఆయన ఐదు పుస్తకాలు రాశారన్నారు. మొదటిది 'చరిత్రలో కొన్ని నిజాలు' రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 'ఏర్పాటు వాదం ఎందుకొచ్చింది' పుస్తకం రాశారని.. మూడో పుస్తకం.. 'ప్రపంచ తత్వం.. నాయకత్వం' రాశారన్నారు. నాలుగోది.. 'ప్రపంచ దేశాలు..పాలనా వ్యవస్థలు' రాశారు. ఇప్పుడు 'ప్రపంచ చరిత్ర' ఆది నుంచి నేటి వరకు పుస్తకం రాశారని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనతో అందరం ఆవేదన చెందాం. గీతం వంటి ఉత్తమ విద్యాసంస్థను ఏం చేశారో చూశారు. ఇటీవల ఎన్నికల్లో దగ్గుబాటి పురందేశ్వరి చొరవను అందరం చూశాం. రాష్ట్ర ప్రజలకు మంచి చేసేందుకు అది ఉపయోగపడిందని చంద్రబాబు అన్నారు. తెలుగులో దగ్గుబాటి రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. రాబోయే తరాలకు జ్ఞానం, విజ్ఞానం అందించాలని మన పెద్దలు ఎప్పుడూ చెబుతుంటారని.. ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహమని కొనియాడారు. భారత చరిత్రను కూడా రాయాలని ఈ సందర్భంగా దగ్గుబాటి వెంకటేశ్వరరావును వెంకయ్య కోరారు.

భారత దేశచరిత్రలో విజయాలు సాధించిన ఎందరి గురించో మనం విన్నామని.. అలాంటి గాథలను ఒక చోట చేర్చి వెంకటేశ్వరరావు పుస్తకం రాశారని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మరింత అధ్యయనం చేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలన సహా అన్ని విషయాలు రాయాలని ఆమె కోరారు.

# బదిలీ షేర్లపై స్టే విధించండి

హైదరాబాద్,మార్చి, 06,

షేర్ల బదలాయింపునకు సంబంధించి హైదరాబాద్‌లోని జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్సీఎల్‌టీ)లో వైకాపా అధినేత జగన్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. కౌంటర్ దాఖలు చేసేందుకు వాద, ప్రతివాదులు సమయం కోరడంతో తదుపరి విచారణను ఎన్‌సీఎల్‌టీ ఏప్రిల్ 3కి వాయిదా వేసింది. తన పేరు మీద, వైఎస్ భారతి పేరు మీద ఉన్న షేర్లను తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిల అక్రమంగా బదిలీ చేసుకున్నారని పిటిషన్ దాఖలు చేశారు. కనీసం తన సంతకాలు లేకుండా షేర్ల బదిలీ జరిగిందని తెలిపారు. విజయమ్మ, షర్మిల, సండూర్ పవర్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌ను ప్రతివాదులుగా పేర్కొన్నారు. బదిలీ చేసుకున్న షేర్లపై స్టే విధించాలని గత వారం జగన్... మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. తాజా పిటిషన్‌తో పాటు.. మధ్యంతర పిటిషన్లపైనా కౌంటర్‌లు దాఖలు చేయడానికి వాద, ప్రతివాదులు గడువు కోరడంతో తదుపరి విచారణను వచ్చే నెల 3కి వాయిదా పడింది. వైఎస్ ఫ్యామిలీలో ఆస్తి వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. వైఎస్ విజయలక్ష్మి, షర్మిల షేర్లను అక్రమంగా బదిలీ చేసుకున్నారంటూ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశ్రయించారు. గురువారం ఈ కేసుపై ఎన్సీఎల్టీ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తల్లి విజయలక్ష్మి, చెల్లి షర్మిల షేర్లు అక్రమంగా బదిలీ చేసుకున్నారంటూ జగన్ పిటిషన్‌లో తెలిపారు. షేర్ల బదిలీ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని కోరారు. మరోవైపు జగన్‌తో సహా షర్మిల, ఇతర ప్రతివాదులు ఎన్సీఎల్టీలో మధ్యంతర పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి వాదిప్రతివాదులు సమయం కోరారు. అయితే, సరస్వతి పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వాటాల బదలాయింపులో షర్మిలను జగన్ అనవసరంగా లాగుతున్నారని ఇటీవల వైఎస్ విజయలక్ష్మి పేర్కొన్నారు. జగన్, తన భార్య భారతి రెడ్డి ట్రిబ్యునల్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని విజయలక్ష్మి నివేదించారు. సరస్వతి వాటాలపై సర్వహక్కులూ తనవేనని పేర్కొన్న విజయలక్ష్మి.. ఆస్తి వివాదాలతో తనను కోర్టులో నిలబెట్టారని, పిల్లల మధ్య వివాదంతో ఏ తల్లీ కోరుకోని విధంగా నిస్సహాయంగా కోర్టులో నిలబడాల్సి వచ్చిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## విద్యార్థుల ఆత్మహత్యలు బాధాకరం

### ఘటనలపై పూర్తిస్థాయి విచారణ : మంత్రి నారా లోకేశ్

అమరావతి, మార్చి, 06,

విద్యాసంస్థల్లో పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని మంత్రి లోకేశ్ అన్నారు కళాశాల విద్యార్థుల ఆత్మహత్యలపై శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నించారు. వారి ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. పలు సమస్యలతో పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ర్యాగింగ్, ఒత్తిడి, ఫీజుల చెల్లింపు వల్ల ఎక్కువగా పిల్లలు ఆత్మహత్యలకు కారణాలవుతున్నాయన్నారు. పాఠశాల విద్యలోనూ మానసికంగా వేధిస్తున్నారనే అంశాలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు.స్కూళ్లలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని నారా లోకేష్ అన్నారు. పిల్లల్లో విద్యాపరంగా ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం చాలా



సీరియస్‌గా భావిస్తుందని పేర్కొన్నారు. ఆత్మహత్యలపై నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలపైనా ఉందని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలకు 12 లక్షల మంది పిల్లలు దూరమయ్యారని అన్నారు. చాలా మంది ప్రైవేటు విద్యా సంస్థలవైపు వెళ్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, టీచింగ్ స్టాఫ్ పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

### జనసేన పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేద్దాం

### పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల, పార్లమెంట్ ఇంచార్జ్ : నయాబ్ కమల్




బనగానపల్లె మార్చి 6

12వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ నయాబ్ కమల్ పేర్కొన్నారు. గురువారం బనగానపల్లి కోఆర్డినేటర్ పత్తి సురేష్ బాబు ఆధ్వర్యంలో కోవెలకుంట్ల మార్కెట్ యార్డ్ ఆవరణంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమల్ మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నయాబ్ కమల్ నాయకులతో కలిసి పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి పార్టీకి దిషా నిర్దేశం చేయబోతున్నారని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గ నాయకులు పిడతల సుధాకర్, బనగానపల్లి నియోజకవర్గ నాయకులు భాస్కర్, దొడియం గురప్ప, నాగ ప్రసాద్ చెన్నకెట్టు బోధనం ఓబులేసు, విజయ్, కొలిమిగుండ్ల మండల నాయకులు పృద్వి పెద్దయ్య, ఆవుకు మండల నాయకులు అజిత్ రెడ్డి, జనార్ధన్, బనగానపల్లి మండల నాయకులు ప్రసాద్, కాసిం షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలు



డోన్ నంది పత్రిక మార్చి 06 పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డోన్ ఐ సి డి ఎస్ లో గురువారం ఉదయం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి తంగామణి, డోన్ సిడి పిఓ, డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, పట్టణ సీఐ ఇంతియాజ్ భాష, ఎంఈఓ ప్రభాకర్, మరియు అంగన్వాడి ఉద్యోగులను శాలువా మెమొంటో లతో ఘనంగా సన్మానించారు.

## దద్దనాల ప్రాజెక్టు రైతులకు వరప్రదాయిని బి.సి. రాజారెడ్డి

బనగానపల్లె మార్చి 6 నంది పత్రిక



దద్దనాల ప్రాజెక్టును నీటితో నింపడం ఇక్కడి రైతులకు వరప్రదాయిని లాంటిదని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. గురువారం ఆయన దద్దనాల ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ప్రాజెక్టులో ఎంత మేరకు నీరు నిల్వ ఉంది , ఏయే గ్రామాలకు ఉపయోగకరంగా ఉంటుందనే విషయాన్ని చిన్న నీటిపారుదల ఏఈ రామమోహన్ రెడ్డికి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దద్దనాల ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 25 అడుగుల మేర నీరు నిల్వ చేయవచ్చుని , ప్రస్తుతం 13 అడుగుల మేర నీరు నిల్వ ఉందని ఏఈ తెలిపారు. ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వారం రోజుల క్రితం సొంత నిధులు ఖర్చు చేసి మోటార్లకు మరమ్మతులు చేయించి ఎత్తిపోతల పథకానికి నీరు విడుదల చేశారని , ఇప్పటివరకు రెండు అడుగుల మేర నీటిమట్టం పెరిగిందని ఏఈ తెలిపారు. ప్రాజెక్టులో నీరు నిల్వ ఉండడం ద్వారా ఐదు గ్రామాల్లోని 1500 ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు , బనగానపల్లి పట్టణంతో పాటు 12 గ్రామాల ప్రజలకు తాగునీటి సమస్య ఉండదని ఏఈ వివరించారు. మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని దద్దనాల ఎత్తిపోతల పథకానికి నీరు విడుదల చేయడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారని రాజారెడ్డి తెలిపారు . కార్యక్రమంలో టీడీపీ నాయకులు భూషన్న, బాలనాయుడు , నాయక్ , విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## సురక్షితమైన నీటి సరఫరాకు కృషి సర్పంచ్ మేరువ చిన్న నరసింహా రెడ్డి.

లిశిరివెళ్ల సిరివెళ్ల



మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామపంచాయతీ ప్రజలకు సురక్షితమైన నీటి సరఫరాను అందించేందుకు కృషి చేస్తున్నట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ మేరువ చిన్న నరసింహ రెడ్డి పేర్కొన్నారు. గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంకులను నీటి వనరులను గురువారం నీటి శుద్ధీకరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.వేసవిలో భూగర్భ జలాలు అడుగంటుతూ నీరు కలుసితం అయ్యే అవకాశాలు ఉంటాయని భావించి ముందు జాగ్రత్త చర్యగానే వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించినట్లు సర్పంచ్ నరసింహారెడ్డి తెలిపారు. గ్రామంలోని నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా గ్రామ ప్రజలు వాడుకునే నీరు సురక్షితంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించామని

నీటి లో గాని ట్యాంక్ లలో గాని హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లు మరియు కాలుష్య కారకాలను నీటి వనరుల నుండి సమర్థవంతంగా తొలగించే చర్యలు చేపట్టామని సర్పంచ్ మేరువ చిన్న నరసింహా రెడ్డి పేర్కొన్నారు.

# మంత్రి నారా లోకేష్ కృషి వల్లే ఏపీకి ఆర్సిలర్ మిట్టల్ ఉక్కు పరిశ్రమ..

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్

## ..రూ.1,47,162 కోట్ల ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగావకాశాలు

కర్నూలు

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలందరికీ తెలియాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ కృషి వలనే రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలంలో.. పేరుగాంచిన ఆర్సిలర్ మిట్టల్ %ు% నిప్పాన్ స్టీల్ పరిశ్రమ రాబోతుందన్నారు. రూ.1,47,162 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడితో (1వ దశలో రూ.61,780 కోట్లు, 2వ దశలో రూ.85,382 కోట్లు) ఈ పరిశ్రమ ఏర్పాటవుతుందని తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. 17.8 ఎంటిపిఏ సామర్థ్యంతో 2 దశలలో (మొదటి దశలో 7.3 ఎంటిపిఏ %ు% 2వ దశలో 10.5 ఎంటిపిఏ) ఏకీకృత ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేస్తారన్నారు.అప్పట్లో ఒడిశాలో పరిశ్రమ పెట్టాలన్న ఆలోచన వారికి ఉండిందన్నారు. 2018లో దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో మంత్రి నారా లోకేష్.. ఆదిత్య మిట్టల్‌ను కలిసి పరిశ్రమను ఏపీలో పెట్టాలన్న దానిపై చర్చించినట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. అయితే 2019లో ప్రభుత్వం మారడంతో ఏపీలో పరిశ్రమ పెట్టాలని ప్రభుత్వం కోరినా అది జరగలేదన్నారు.



తీరా మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వం రావడంతో ఒకే ఒక్క జూమ్ కాల్‌లో లోకేష్.. ఆదిత్య మిట్టల్‌తో మాట్లాడి ఏపీలో పరిశ్రమను పెట్టేలా ఒప్పించారని మంత్రి టి.జి భరత్ తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం, ఎన్డీయే ప్రభుత్వం ఉందన్న నమ్మకంతోనే పరిశ్రమ రాష్ట్రానికి వచ్చిందన్నారు. దేశంలోనే అతిపెద్ద ఉక్కు పరిశ్రమగా ఇది నిలిచిపోతుందన్నారు. ఇటీవల జరిగిన దావోస్ సదస్సులో కూడా ఏపీని బాగా ప్రమోట్ చేశామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌తో కలిసి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను పెట్టుబడిదారులకు వివరించినట్లు మంత్రి తెలిపారు.

# వైబోవంగా స్వామివార్ల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం.





నందికొట్కూరు మార్చి 6(

మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో గురువారం సర్పంచ్ రవియాదవ్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ గణపతి సహిత శ్రీ లక్ష్మీ సత్యనారాయణ స్వామి, సీతా లక్ష్మణ హనుమాన్ సమేత, శ్రీ రామచంద్రస్వామి, వృషభధ్వజ ఆలయ శిఖర సహిత, శ్రీ వీరాంజనేయ స్వామి, శ్రీ రాధాకృష్ణ వీరబ్రహ్మేంద్ర స్వాముల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం భక్తాది ప్రజల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మండ్రా శివానందరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు సర్పంచ్ రవి యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ప్రత్యేక పూజలలో మండ్రా శివ నంద రెడ్డి పాల్గొని వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ విగ్రహాలు ప్రతిష్టింపజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి,కౌన్సిలర్ జాకిర్ హుస్సేన్, మిడ్తూరు టిడిపి మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, గ్రామ నాయకులు మద్దిలేటి, రమేష్ రెడ్డి, మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు భక్తాది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

కొత్తపల్లి:

అనుమానస్పద స్థితిలో వ్యక్తికి రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు అయి మృతి చెందిన ఘటన గురువారం సాయంత్రం కొత్తపల్లి, ఎం.లింగాపురం గ్రామాల మధ్య చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే మండలంలోని వీరాపురం గ్రామానికి చెందిన బోగోలు సుబ్బారెడ్డి (75) గోకవరం గ్రామ శివారుల్లోని దర్గావద్ద జరిగిన ఉరుసు. కార్యక్రమానికి వెల్లి తిరిగి ఎక్సెల్ మోటారు సైకిల్పై తనతోపాటు అదే గ్రామానికి చెందిన శివలింగారెడ్డితో కలసి తిరిగి వస్తున్నారు. అయితే ఎం. లింగాపురం గ్రామం దాటి కొత్తపల్లి గ్రామానికి వస్తున్న తరుణంలో బైక్లో పెట్రోల్ అయిపోయింది. దీంతో శివలింగారెడ్డి నేను వేరే బండిపై వస్తానని అక్కడే దిగి పోయాడు. సుబ్బారెడ్డి మోటారు సైకిల్ను అటు,ఇటు ఊపడంతో మళ్లీ స్టాట్ అవ్వడంతో తనతో వచ్చిన శివలింగారెడ్డి నువ్వు వెల్లు నేను వేరే బండిపై వస్తాలే అనడంతో అతనొక్కడే బండిపై బయలు దేరాడు. శివలింగా రెడ్డి రావడం కాస్తా అలస్యం అయింది. వెనుక వస్తున్న శివలింగారెడ్డి వచ్చేసమయానికి కొత్తపల్లి మలుపువద్ద రోడ్డుపై రక్తపుమడుగులో అపస్మారక స్థితిలో పడిఉన్న సుబ్బారెడ్డిని చూసి భయభ్రాంతుడయ్యాడు. ఎంత పిలిచిన పలక పోవడంతో రోడ్డుపై వెలుతున్న వారి సహాయంతో కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని తరలించగా అక్కడి వైద్యులు తలకు, కాళ్లు, చేతులకు ప్రథమ చికిత్స చేసి ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు రెఫర్ చేశారు. తలకు తీవ్రగాయాలు కావడంతో ముక్కులో, చెవుల్లో నుంచి రక్తం వస్తుండడంతో అక్కడ కూడి పరిస్థితి విషమించడంతో





ఆత్మకూరు వైద్యులు కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు రెఫర్ చేశారు. అక్కడినుంచి 108 వాహనంద్వారా కర్నూలు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమచారం. అయితే ఈ ప్రమాదం ఏదైన వాహనం ఢీకొనడంతో జరిగిందా.. తనంతట తానే మోటారు సైకిల్ నుంచి ప్రమాద వశాత్తు కింద పడ్డాడ అన్న విషయం తెలియాల్సి ఉంది.

# కొణిదెల పాఠశాలను సందర్శించిన డీఈవో జనార్దన్ రెడ్డి.



నందికొట్కూరు మార్చి 6

మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను గురువారం జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమావేశమైన డిఇవో జనార్ధన్ రెడ్డి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పరీక్షకు ప్రిపరేషన్ సూచనలను విద్యార్థులు విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో సర్పంచ్ నవీన్ మరియు మండల విద్యాధికారి ఎంఈఓ సుభాన్ తో కలిసి డిఈఓ జనార్ధన్ రెడ్డి టెంకాయ మొక్కలను నాటారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



### 12,వతేదీన జైకిసాన్ పార్క్ లో
## పురపాలక సంఘం మార్కెట్ల వేలం.
**ఎస్. బేబీ. మున్సిపల్ కమిషనర్.**



నందికొట్కూరు మార్చి6(నంది పత్రిక

నందికొట్కూరు పురపాలక సంఘమునకు చెందిన మార్కెట్ల వేలంపాటలను నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ ఎస్. బేబీ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2025- 26 ఆర్థిక సంవత్సరం కాను పురపాలక సంఘ పరిధిలోని వారపుసంతా, దిన కూరగాయల మార్కెట్, బస్టాండ్ ఫీజులు, జంతు వధశాల, మరియు మాంసం మార్కెట్ లకు సంబంధించి 12వ తేదీ స్థానిక జై కిసాన్ పార్క్ నందు బహిరంగ వేలం పాటలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు సాల్వెన్సీ సర్టిఫికెట్ల తో పాల్గొనాలని కోరారు. వేలం షరతులను మున్సిపల్ కార్యాలయం నందు తెలుసుకోవచ్చునన్నారు.

## దినసరి సుంకం వసూళ్లకు బహిరంగ వేలం పాట

గుత్తి( అనంతపురం జిల్లా) పల్లె వెలుగు దినపత్రిక మార్చ్ 6



మున్సిపాలిటీ కార్యాలయంలో దిన సరి సుంకం వసూల్ లకు బహిరంగం వేలం పాట ప్రారంభమైనది. మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా ఆధ్వర్యంలో ఈ భ హిరంగ వేలంపాట కొనసాగింది.భహిరంగ వేలం పాట వద్ద ఏ లాంటి అవాంచనియా సంఘటన లు జరగకుండా గట్టి పోలీస్ బందోస్తు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ బహిరంగ వేలం పాటకు అనేకమంది దరఖాస్తుదారులు హాజరయ్యారు.

## ఉమ్మడి నెల్లూరు జిల్లా..గూడూరు రూరల్




**ఆటో స్కూటీ ఢీ..ఇద్దరు మృతిలి**

నెల్లూరు జిల్లా( గూడూరు) చీఫ్ బ్యూరో మార్చి 6

తిప్పవరప్పాడు సైదాపురం మధ్యలో ఘోర రోడ్డు ప్రమాదం..సైదాపురం కు చెందిన భార్యా భర్తలు మృతి..కూతురికి స్వల్ప గాయాలుగూడూరు రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు...గూడూరు రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో తిప్పవరప్పాడు నుండి సైదాపురం వెళ్లే మార్గం లో స్కూటీ మరియు ఆటో ఢీకొన్నాయి,ఈ ఘటన లో స్కూటీ పై ప్రయాణిస్తున్న భార్యాభర్తలు దొడ్డగ మునయ్య(40) జ్యోతి(30)అనేవారు అక్కడికక్కడే చనిపోయారు, వాళ్ల పాప వైష్ణవి 12 కి గాయాలయ్యాయి...పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు...

## చెత్తను రోడ్డు మీద వేస్తే, చర్యలు తప్పవు



గుంతకల్ (అనంతపురం జిల్లా )మార్చ్ 6

మున్సిపాలిటీ పలు వార్డులలో జరుగుతున్న శానిటేషన్ పనులను మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ పరిశీలించారు. పరిసరాల శుభ్రత పై వార్డు ప్రజలకు అవగాహన కలిగించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే జనాలు ఆరోగ్యంగా ఉంటారని హితువు పలికారు. చెత్తను రోడ్డు మీద వేస్తే, చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సీజనల్ హాస్టల లో దోపిడీని అరికట్టాలని ,




**బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య ,,,,,,**
**సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కి,,,,,,**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 6**

ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు శేఖర్ నాయుడు, ఉదయ్ అశోక్, ఆర్యన్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాల్లో అనేక కుటుంబాలు వలసలు వెళ్తుంటే రాష్ట్ర ప్రభుత్వం వారి పిల్లల చదువులు మధ్యలో ఆగిపోతాయనే ఉదేశముతో మంత్రాలయం, ఆదోని, ఆలూరు ప్రాంతాలలో విద్యార్థులకు డ్వాక్రా సంఘాలకు ,స్వచ్ఛంద సంస్థల తో సీజనల్ హాస్టల్ లు ఏర్పాటు చేస్తే వాటిని నీ ఆసరాగా తీసుకుని విద్యార్థులకు భోజన వసతులు ఏర్పాటు చేయకుండా తపుడు హాజర్లు వేసుకొని వెలకు వెలు నిధులు దోచుకుంటూ విద్యార్థులకు అన్యాయం చేస్తున స్వచ్ఛంధ సంస్థల ను తొలగించి ప్రభుత్వమే సీజీనలు హాస్టల్ భాధ్యత తీసుకుని నడిపించాలని వార్ డిమాండు చేశారు

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి : నయూబ్ కమల్







**కష్టపడినా ప్రతి జనసేన కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది**
**జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ విడుదల**
**పవన్ కళ్యాణ్ ని అసెంబ్లీ గేటు కూడా తాగనివ్వమన్న వ్యక్తులు ఈరోజు ప్రతిపక్ష హెూదాని కోల్పోయారు**

ఆళ్లగడ్డ:

ప్రతినిధి మార్చి 6 నంది పత్రిక ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నయూబ్ కమల్ , గుంటూరు నగర జనసేన పార్టీ సెక్రెటరీ ప్రసాద్ రావు ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య , నంద్యాల జనసేన పార్టీ నాయకులు పిడతల సుధాకర్ పాల్గొని జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ను విడుదల చేశారు. నయూబ్ కమల్ మాట్లాడుతూ మార్చి 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ దశాబ్దం పాటు ఎన్నో కష్టనష్టాలు భరించి ఈరోజు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో పవన్ కళ్యాణ్ కృషి ఎంతో ఉందని తెలియజేశారు. సమావేశం అనంతరం రంజాన్ ఉపవాసాల దీక్షల సందర్భంగా ఈద్గా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మైలేరి మల్లయ్య మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జండా మోసిన ప్రతి కార్యకర్తకు కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అవుతారని అంతవరకు ఓపికతో పార్టీలో పని చేయాలని ఆవిర్భావ దినోత్సవం కు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు మాబు హుస్సేన్, నరేంద్ర యాదవ్, దూదేకుల బాబు, బ్రహ్మేంద్ర కుమార్, వెంకటసుబ్బయ్య, సురేంద్ర, బావికాడి గుర్రప్ప, ఆంజనేయులు, కోటి, శ్రీరాములు, రాజారాం, తిమ్మరాజు యాదవ్, చాకలి శివ, శీలయ్య, సజ్జన నాగేంద్ర, పోలా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎక్కడా సాగు, త్రాగునీటి సమస్య తలెత్తకూడదు..




**అక్రమ నీటి మళ్లింపులేకుండా గట్టి నిఘా ఉంచాలి..**
**తూడు తొలగింపు పనులు పరిశీలించిన కలెక్టర్..**
**పంప్ హౌస్ వద్ద మొక్కలు నాటిన కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

ఏలూరు చీఫ్ బ్యూరో, మార్చి, 6:

నంది పత్రిక జిల్లాలో త్రాగునీరు, సాగునీటికి ఎటువంటి సమస్య లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఇరిగేషన్ శాఖాధికారులను ఆదేశించారు. గురువారం దెందులూరు మార్కెట్ కమిటీ చెక్ పోస్టు సమీపంలోని ఏలూరు నగరానికి సాగునీటి సరఫరా చేసే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును రెవిన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ, మత్స్యశాఖ, ఆర్ డబ్ల్యూఎస్, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి కలెక్టర్ కె. వెట్రిసెల్వి పరిశీలించారు. ఈ సందర్భంగా దెందులూరు కాలిబాట వంతెన వద్ద ఏలూరు కాల్వలో తూడు తొలగింపు పనులను కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయానికి అవసరమైన సాగునీరు అందించడంతోపాటు ఏలూరు నగర ప్రజలకు త్రాగునీరు సరఫరాచేసే విషయంలో ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఏలూరు కాలువ ద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను నీటితో నింపేందుకు అవసరమైన పర్యవేక్షణకూడా చేయాలన్నారు. వేసవిలో త్రాగునీటికి ఎటువంటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఇరిగేషన్ కెనాల్స్ నుండి అనధికార సాగునీటి వినియోగం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చేపల చెరువులకు అక్రమంగా నీటి మళ్లింపులేకుండా ఏలూరు కాలువ కు సంబంధించి జిల్లా పరిధిలోని 30 కిలోమీటర్ల మేర ఉంగుటూరు, భీమడోలు, దెందులూరు, తహాశీల్దార్లు కాలువ గట్ల వెంబడి క్షేత్రస్థాయిలో పర్యటించి నిఘాఉంచాలన్నారు. రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయ, మత్స్యశాఖ అధికారులతో కూడిన బృందాలు గట్టినిఘా ఉంచాలన్నారు. అన్నిస్లూయిజ్ లపై కూడా నిఘా ఉంచాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలోని మంచినీటి నీరు చెరువులను కాల్వలను మూసివేసేలోగా పూర్తిస్థాయిలో నింపుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా సాగు, త్రాగునీటికి ఎటువంటి కొరతా లేకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతంలోని పొలాలకు సాగునీరు, గ్రామాలకు త్రాగునీటి కొరత లేకుండా చూడాలని, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న తూడు, గుర్రపుడెక్క వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు కాలువ ద్వారా సాగు, తాగునీరు అందించే అంశంపై వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి . నాగార్జునరావు మాట్లాడుతూ తాగునీటి అవసరాల కోసం ఈనెల 11వ తేదీ వరకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని, తిరిగి మార్చి 25 నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు నీటిని సరఫరా చేస్తామని చెప్పారు. ప్రస్తుతం ఏలూరు కాలువ మూడున్నర అడుగుల మేర ఉందని వివరించారు. జిల్లా కలెక్టర్ వారి సూచన మేరకు రైతాంగానికి, ఏలూరు నగరప్రజల అవసరమైన త్రాగునీటి అవసరాలకు నీరు విడుదల చేయడంలో పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వాటర్ పంప్ హౌస్ వద్ద జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మొక్కలు నాటారు. కలెక్టర్ వెంట ఏలూరు నగరపాలక సంస్థ కో-ఆప్షన్ మెంబర్ ఎస్.ఎం.ఆర్. పెదబాబు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్,నగరపాలక సంస్థ కమిషనీర్ భానుప్రతాప్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా మత్స్యశాఖ జెడి నాగలింగాచార్యులు, ఇంజనీర్లు పి . సుబ్రహ్మణేశ్వరరావు, ఎస్. సుబ్రహ్మణ్యేశ్వరరావు, తహసీల్దార్లు సుమతి, రమాదేవి,పూర్ణ,శ్రీనివాస్, నీటిపారుదల సంఘాల చైర్మన్ వెలమటి రామచంద్రప్రసాద్, సాగునీటి సంఘాల అధ్యక్షులు నెరుసు వెంకటరమణ, మాజీ సర్పంచ్ లుకలాపు సత్యనారాయణ, సాగునీటి సంఘం సభ్యులు బోసి ఎఫ్రాయిమ్, స్థానిక రైతులు ఉన్నారు.



# వివాహ వేడుకలలో ,వైయస్సార్ నాయకులు,




ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 6

ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం గుంటిరంగ స్వామి దేవాలయంలో వైయస్ఆర్ సిపి జిల్లా మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు సావిత్రమ్మ గారి మనవడు ఉపేంద్ర వివాహ వేడుకలలో నందవరం మండలంలోని హెచ్.బాపురం వైయస్ఆర్ సిపి నాయకులు చిన్న రాముడు అన్న కుమారుడు వంశీ వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శు భాకాంక్షలు తెలియజేసిన వైయస్ఆర్ సిపి నందవరం మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్, మాజీ నియోజవర్గ బిసి సెల్ అధ్యక్షులు విరుపాక్షి రెడ్డి, ప్రచార విభాగం నియోజకవర్గ అధ్యక్షులు చాంద్ బాషా, కోటేశ్వరరావు, బాపురం నర్సిరెడ్డి, బజారి, సుధాకర్,నాయకులు,కార్యకర్తల తదితరులు.

# రాష్ట్ర మంత్రి కేఎండి ఫారూక్ ని,,



**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ,**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 6**

రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ శాఖ మంత్రివర్యులు కేఎండి ఫారూక్ ని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసి. ఎమ్మిగనూరులో నూతన కోర్టు భవనం నిర్మాణం గురించి, మైనార్టీ సంక్షేమం, సమస్యల గురించి మంత్రి ని విన్నవించారు.



అహోబిలం బ్రహ్మోత్సవాలలో ఆకట్టుకున్న కూచిపూడి నిత్య ప్రదర్శన

ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 6 నంది పత్రిక అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసే భక్తులకు కనువిందుగా దేవస్థానం పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అహోబిలంలోని తాళ్లపాక అన్నమాచార్య కళావేదికలో గురువారం రాత్రి కొత్తపేట శారదా కళాక్షేత్రం కళాకారులతో కూచిపూడి నృత్య ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన యాత్రికులను భక్తులను ఎంతో ఆకట్టుకుంది.

## 7వ తేదీన పాలిటెక్నిక్ కళాశాల లో జాబ్ మేళా



**నార్పల (అనంతపురం జిల్లా )పల్లెవెలుగు మార్చ్ 6**

ఈనెల 7వ తేదీన నార్పల ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల లో జాబ్ మేళా నిర్వహించడం జరగుతుందని ప్రిన్సిపాల్ డేవిడ్ బుధవారం తెలిపారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బిగ్ సీ, నవభారత్ ఫర్టిలైజర్ కంపెనీలు జాబ్ మేళా నిర్వహిస్తున్నాయని తెలియజేసారు.10వ తరగతి, ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువత హాజరై తమ ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు.పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 9010039901నెంబర్ కు ఫోన్ చేసి వివరాలను తెలుసుకోవని తెలియజేసారు.

## కాలనీ లో మౌలిక సదుపాయాలు కల్పించండి.



**గుంతకల్ (అనంతపురం జిల్లా) (పల్లె వెలుగు దినపత్రిక )మార్చ్ 6**

గుంతకల్ దోనిముక్కల రోడ్ ఇంద్రమ్మ కాలనీలో బుధవారం టీపి ఏ నాయకులు మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రం స్వామి మాట్లాడుతూ కాలనీ లో నూతన సీసీ రోడ్లు వేపించాలని, తాగు నీటి సమస్య చాలా ఎక్కువ ఉందని, రాత్రి సమయం లో పాముల ఎక్కువ గా తిరుగుతున్నాయని ఆయన అధికారుల కు తెలియజేశారా.తోరలో నే కాలనీ మౌలిక సదుపాయాలు కలిపిస్తామని మునిసిపల్ %ణ. జు%.,కృష్ణమూర్తి తెలిపారు.

# దిగు అహోబిలంలో ఘనంగా ధ్వజారోహణం...







ఎగు అహోబిలంలో హంస వాహనంపై

కొలువుదీరిన అహోబిలేసుడు

ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 6



ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం దిగువ అహోబిలం క్షేత్రంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని వేద పండితులు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో ఎలాంటి విఘ్నాలుగా కలగకుండా శ్రీ మహావిష్ణువు వాహనమైన గరుత్మంతున్ని ప్రార్థించి గరుడ ధ్వజాన్ని ఆలయ ధ్వజస్తంభం పై ఎగురవేశారు. భేరీ పూజ నిర్వహించి సమస్త దేవతలకు ఆహ్వానం పలికారు.

# నంద్యాల ఎస్ డి పి ఐ కార్యాలయంలో ఈ డి సోదాలు
## - ఏమీ దొరకక ఖాళీ చేతులతో పలయానం చిత్తగించిన ఈ డి అధికారులు

**అగ్రికల్చర్ రిపోర్టర్ మార్చి 06:-**

నంద్యాల ఎస్ డి పి ఐ కార్యాలయంపై ఈ రోజు మధ్యాహ్నం 12:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు %జుఅటశీతీఎవఎవత్ ఐఅతీవఞశీతీఞవ (జుణ%) అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల సమయంలో అధికారులు కార్యాలయాన్ని పూర్తిగా పరిశీలించి, డాక్యుమెంట్లు, ఫైనాన్షియల్ లావాదేవీలను సమగ్రంగా పరిశీలించారు.అయితే, చాలా గంటల పాటు జరిగిన ఈ తనిఖీల్లో ఎలాంటి అక్రమాలు లభించలేదు. దీనితో ఏమీ దొరకక నిరాశచెందిన %జుణ% అధికారులు చివరికి కార్యాలయం నుండి వెనుదిరిగారు. ఈ పరిణామం స్పష్టంగా రాజకీయ కక్షతో ప్రేరేపించబడిన చర్య అని ఎస్ డి పి ఐ నాయకులు మజీద్ ఖాన్ అభిప్రాయపడ్డారు.

నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ దాడులు అధికార పార్టీ చేతిలో %జుణ% ఒక రాజకీయ ఆయుధంగా మారినట్లు స్పష్టంగా చూపిస్తున్నాయి. వప్పు సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఎస్ డి పి ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త0గా ప్రజాస్వామ్య బద్ధంగా, చేస్తున్న నిరసనలకు భయపడే బిజెపి సంపరివార్ ఈడిని





ఉపయోగించుకొని మా ఈ నిరసనలను ఆపాలనుకోవడం వారి మూర?త్వమని తెలిపారు. బిజెపి ప్రభుత్వం చేసే ప్రతి ప్రజావ్యతిరేక పనిని ఎదుర్కోవడంలో ఎస్ డి పి ఐ ముందు వరుసలో ఉంటుందని ఇటువంటి ఈడి , బీడీ దాడులకు భయపడే ప్రసక్తే లేదని తెలిపారు .ఇలాంటి అక్రమ దాడులు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారతాయి. మేము ఎప్పటికీ చట్టానికి లోబడి, ప్రజా హితాన్ని కాపాడే విధంగా పనిచేస్తాం అని పేర్కొన్నారు



# విద్యార్థులకు పోలీసుల విధులపై అవగాహన

అనంతపురం అర్బన్

(పల్లెవెలుగు దినపత్రిక )మార్చ్ 6

అనంతపూర్ జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని కొన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ గురువారం నిర్వహించారు. పోలీసుల విధుల పై పోలీసుల అవగాహన కల్పించారు. విధుల్లో ఉపయోగించే పరికరాలను ప్రదర్శించి వాటి గురించి వివరించారు పోక్సో యాక్ట్, ర్యాగింగ్, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన



పెంచుకోవాలని సూచించారు.

## ఆయుష్మాన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో హైస్కూల్లో మెడికల్ క్యాంపు

**మలుగు జిల్లా బ్యూరో : మార్చి 6 ( నంది పత్రిక)**

9 వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ములుగు ఆయుష్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో మల్లంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో మెడికల్ క్యాంపు నిర్వహించడమైనది. మరియు యోగా లో మెడిటేషన్, ఆసనాలు, హెల్త్ డైట్ పై ఓరియంటేషన్ క్లాస్ ఇవ్వడం జరిగింది.

మరియు సన్ స్ట్రోక్ ప్రివెన్షన్ గురించి కూడా వివరించడమైనది.

ఇందులో భాగంగా ములుగు డిపిఎం చంద్ర గారు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య ఫార్మసిస్ట్ ఉష , యోగా ఇన్స్ట్రక్టర్ రామకృష్ణ హెడ్మాస్టర్ మరియు మిగతా స్కూల్ టీచర్స్ మొత్తం112 మంది పిల్లలు పాల్గొన్నారు.



### మంత్రి లోకేష్ ని కలిసిన రాప్తాడు పరిటాల సునీత



రాప్తాడు (అనంతపురంజిల్లా )
పల్లె వెలుగు తెలుగుమార్చ్ 6

తాడేపల్లి లో ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను బుధవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం రాప్తాడు నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను గురించి చర్చించారు. నియోజకవర్గం లోని ఆరు మండలాల్లోని పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు తెలుగుదేశం పార్టీ ఉన్నత శ్రేణులు పాల్గొన్నారు.

## జె.యన్.టి.యూ .
## .పెండింగ్ గ్రాంట్ ను విడుదల చేసిన ప్రభుత్వం



అనంతపూరం పల్లెవెలుగుదినపత్రిక మార్చ్ 6

అనంతపురం %జీచీఖ% గత ఆర్థిక సంవత్సరాని కు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఉన్న ?15కోట్ల గ్రాంట్ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.ఇందుకు జె. యన్. డు. యూ. లో ని భోదన, భోదనేతారా సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారారు.మరి కొన్ని రోజులలోనే రిటైర్డ్ అయిన ఉద్యోగస్తు లకు వేతనాలు పెండింగ్ లో ఉన్న ప్రస్తుత ఉద్యోగస్తులు మేలు జరగన్నుది.

### పోలీసుల విచారణకు హాజరైన
## మాజీ వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్

హిందూపురం(సత్యసాయి జిల్లా)

వైసీపీ నేత, మాజీ హిందూపూర్ ఎంపి గోరంట్ల మాధవ్ విజయవాడ సైబర్ క్రైమ్ పి.ఎస్. లో పోలీసుల విచారణకు హాజరయ్యారు. అత్యాచారా బాధితుల పేర్లను బయటపెట్టారని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు అయింది ఇలా పేర్లు బయట పెట్టడం నిబంధనలకు వ్యతిరేకమని గత ఏడాది నవంబర్ 2న పద్మా ఫిర్యాదులో పేర్కొన్నారు.

### నడివి వంక మరువ ప్రొటెక్షన్ వాల్ కు నిధులు ఇవ్వండి: అనంతపురం ఎమ్మెల్యే



అనంతపురం( పల్లె వెలుగు) 6 మార్చి

అమరావతిలో ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను బుధవారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బుధవారం కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలోని నడిమి వంక, మరువ ప్రొటెక్షన్ వాల్ కు నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. ఇందుకోసం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు అనంతపురం నియోజకవర్గంలోని పలువురు టిడిపి శ్రేణులు కూడా పాల్గొన్నారు.

### నల్గురు మట్కా నిర్వాహకులు అరెస్ట్

తాడిపత్రి (అనంతపురం జిల్లా )



తాడిపత్రి లో మట్కా నిర్వహిస్తుంట్లు సమాచారం అందకున్న పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. బస్టాండ్ పార్కింగ్ వద్ద సీఐ సాయి ప్రసాద్ తన సిబ్బంది కలిసి దాడులు నిర్వహించగా నలుగురు వ్యక్తులను అదుపులో తీసుకొన్నారు. వారి వద్ద నుంచి రూ 30,000 లను సీజ్ చేశారు.మరియు మణికంఠ, కొండమ నాయుడు, పుల్లయ్య, ఆదినారాయణ పై కేసు నమోదు చేశారు.

# సిమెంట్ నగర్ లో ఎన్సిడిసిడి సర్వే.





**అసంక్రాన సంక్రాన వ్యాధుల గుర్తించే గృహ సర్వే.**
**తనిఖీ చేసిన నోడల్ అధికారి**
**డాక్టర్ కాంతారవు నాయక్.**

బేతంచెర్ల మార్చి 6

బేతంచెర్ల మండల పరిధిలో గల సిమెంట్ నగర్ గ్రామమునందు గురువారం జిల్లా నోడల్ అధికారి డాక్టర్ కాంతారావు నాయక్ ఎన్సిడిసిడి సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బందికి క్వాలిటీ సర్వే చేయాలని తగు సూచనలు సలహాలు చేశారు. అసంక్రాన సంక్రాన వ్యాధుల గుర్తించే గృహ సర్వే నందు అనుమానిత క్యాన్సర్ కేసులను నంద్యాల గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపవలయునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మొహతాబ్ మరియు ఎమ్ఎల్ హెచ్పిఎస్ సువర్ణ, రాజేశ్వరి ఎఎన్ఎం వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తరపున నంద్యాల జిల్లాకు
## ముగ్గురు కెరీర్ మరియు మానసిక కౌన్సిలర్లు ఎంపిక.

రుద్రవరం ప్రతినిధి మార్చి 6

రుద్రవరం మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నంద్యాల జిల్లా %యా.ా.యా% తరపున ఎంపిక చేయబడిన కెరీర్ మరియు మానసిక కౌన్సిలర్ %చీ%.మౌలాలి యొక్క పనితీరును గురువారం నాడు నంద్యాల జిల్లా %+జణూ% శ్రీమతి నాగ సులోచన మరియు రాష్ట్ర %ూవీఖ% కోఆర్డినేటర్ డాక్టర్ ఛాయేంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 9,10 తరగతుల విద్యార్థులకు కెరీర్ మరియు మానసిక ఆరోగ్య స్థితుల గురించి తెలియజేయడం కోసం ప్రత్యేకంగా 3 కౌన్సిలర్లని నియమించడం జరిగిందని వీరు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9,10 తరగతుల విద్యార్థులకు ఒక వారం పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారని, ఈ శిక్షణ కార్యక్రమం రుద్రవరం మండలంలో గత వారం నుంచి మొదలైందని రుద్రవరం మండలంలోని ఎల్లా వత్తుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతవారం శిక్షణ కార్యక్రమం పూర్తిచేసుకుని రుద్రవరం మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఉన్నత పాఠశాలలో కొనసాగుతుందని ఈ సందర్భంగా కౌన్సిలర్ యొక్క




పనితీరును తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం %వీజూ% 1 రఘురామయ్య %వీజూ% 2 లక్ష్మీదేవి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు %జీఎ% సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలు







**-8వ తేదీ రామకృష్ణ పి.జీ. కళాశాలలో**
**పురస్కార ప్రధానం**
**-పురస్కార గ్రహీతలు: రజియా సుల్తానా, డాక్టర్ శ్రీదేవి,విజయ కుమారి, రత్న లక్ష్మీ, వెంకటేశ్వరీ**

నంద్యాల ప్రతినిధి. మార్చి 06. (నంది పత్రిక ):ఈనెల 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకున్న మహిళలను పురస్కారాలతో సత్కరిస్తున్నది. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రజియా సుల్తానా, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ విజయ కుమారి, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రముఖ కవయిత్రి రత్న



లక్ష్మీ,సంఘమిత్ర సేవా సంస్థ ద్వారా సేవలందిస్తున్న వెంకటేశ్వరి ఈ పురస్కారాల కోసం ఐఎంఏ పురస్కార కమిటీ ఆహ్వానించడం జరిగిందని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ,ఐఎంఏ నంద్యాల అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన రావు,కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన ప్రకటించారు.కార్యాచరణ వేగవంతం ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ నినాదం. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా లేదా మరింత ఉన్నతంగా చేరుకోవడానికి కార్యాచరణ వేగవంతం చేయడం ఈ సంవత్సర లక్ష్యం. ఆ దిశలో అందరూ కలిసి కృషి చేయాలని ప్రకటనలో కోరారు.

## నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్
## సీ.ఐ కుమారుడి వివాహా కార్యక్రమంలో పాల్గొన్న ఎం.పి నాగరాజు

కర్నూలు నంది పత్రిక.....కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ సీ.ఐ మధుసుధన్ గౌడ్ కుమారుడి వివాహా కార్యక్రమానికి ఎం.పి బస్తిపాటి నాగరాజు హాజరయ్యారు... నగరంలో ని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ వివాహా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు... ఈ సంధర్భంగా ఎం.పి నాగరాజుకు సీ.ఐ మధుసూదన్ గౌడ్ దంపతులు కృత్ఞతలు తెలిపారు.

## ఆరోగ్యకరమైన నవ సమాజం నిర్మిద్దాం భావితరాలకు ఉజ్వల బంగారు బాటలేద్దాం

**కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్**
**రైతు సంక్షేమ సేవా సంఘం**
**వ్యవస్థాపక అధ్యక్షులు**



మేడ్చల్ నంది పత్రిక మార్చి 06: రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ మాట్లాడుతూ రైతు ఐదేళ్లు భూమిలో బురదలో పెట్టుతనే మనము ఐదేళ్లు నోట్లో పెట్టుకుంటున్నామని రైతు చెమటూర్చి కష్టపడి పండిస్తేనే మనము తింటున్నామని అలాంటి రైతుకు ప్రతి ఒక్కరు మద్దతుగా ఉంటూ ఏదో ఒక విధంగా సహాయ సహకారాలు అందించాలని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ అన్నారు. రైతుకు ప్రభుత్వం కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందియాలని వాళ్లను లాభసాయక వ్యవసాయానికి తోడ్పడుతూ దళారులను పూర్తిగా అరికట్టి రైతు పండించిన పంటకు రైతే గిట్టుబాటు ధర నిర్ణయించు కునే వెసల బాటు కల్పించాలి వారికి మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలి మంచి ఆరోగ్యకరమైన పంటలు పండిస్తే గిట్టుబాటు ధర రాకుంటే వాటికి ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఏదో ఒక విధంగా సహాయము అందించాలని తెలిపారు. రైతు సంక్షేమ సేవా సంఘం రైతులకు మద్దతు తెలుపుతుంది అని రైతు కూడా అన్ని రకాల పంటలు పండించాలని తెలిపారు. రైతులు కూడా పంట మార్పిడి చేస్తూ అన్ని విధాల పంటలు పండించడానికి ముందుకు రావాలి ఆరోగ్యకరమైన లాభదాయకమైన పంటలను పండిస్తూ సమాజా ఆరోగ్యము కాపాడాలని రైతు సంక్షేమ సేవ సంఘం రైతులకు సూచనలు చేస్తూ అన్నం తినే ప్రతి వ్యక్తి అన్నం పెట్టే రైతుకు అండగా ఉండాలి రసాయనక ఎరువులు హైబ్రిడ్ పంటలు పూర్తిగా తగ్గించి సేంద్రియ వ్యవసాయం ద్వారా పాత పంటలు పండించడానికి రైతులు ముందుకు రావాలి అని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ రైతులకు సూచనలు చేశారు ఆహారంతోనే ఆరోగ్యమని అందరూ గ్రహించి ముందుకు రావాలని కోరారు.

## వివాహామహెూత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 6**

(జయశంకర్ భూపాలపల్లి జిల్లా): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఈరోజు భూపాలపల్లిలో జరిగిన ఎన్ హెచ్ ఆర్ సి స్టేట్ సోషల్ మీడియా సభ్యుడు (నిజం), ఖాసింపల్లి గ్రామానికి చెందిన నారం వేణు – సాయిప్రియ ల వివాహ మహెూత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను శతమానం భవతి అని, దీర్ఘ సుమంగళీ భవః అని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోటగిరి సతీష్ గౌడ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శిల్పాక నరేష్, పట్టణ అధ్యక్షులు రాధాకృష్ణ, మండల అధ్యక్షులు సమ్మయ్య, జాలిగపు కుమారస్వామి, సదానందం, వేణు మిత్రబృందం ఉప్పుల రాజు, సిరిబొమ్మల రాజు, అట్కాపురం సతీష్, అఖిలేష్ గుప్తా, దుడ్డేల నరేష్, సోషల్ మీడియా టీం కొడారి గణేష్ యాదవ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మైనంపల్లి యువసేన అధ్యక్షులు బాలరాజు యాదవ్



**మల్కాజిగిరి మార్చి 06:**

మైనంపల్లి యువసేన అధ్యక్షులు బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో మా దేవుడు మీరేనయ్యా ఇంటింటా మైనంపల్లి 2025 క్యాలండర్ మాజీ ఎమ్మెల్యే మల్కాజిగిరి మైనంపల్లి హన్మంతరావు చేతుల మీదుగా మా దేవుడు మీరే నయ్యా క్యాలండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్ బికె శ్రీను మద్ది అగమయ్య కొలుపుల అనిల్ మోటికే శేఖర్ మరియు సీనియర్ నాయకులు తరితరులు పాల్గొన్నారు.



# ప్రపంచములోనే నిత్య పూజలు అందుకుంటున్న 2 వ శ్రీ జగజ్జననీ నంద్యాల దేవాలయం





**-భక్తి శ్రద్దలతో శ్రీ జగజ్జననీ ప్రతిష్ఠా షోడశ వార్షికోత్సవ పూజలు ప్రారంభం**

నంద్యాల ప్రతినిధి. మార్చి 06 . (నంది పత్రిక ):స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర ఫాల్గుణ శు? సప్తమి గురువారం 06-03-2025 వ తేది నుండి శు? ఏకాదశీ సోమవారం 10-03-2025వ తేది వరకు పాంచాహ్నికదీక్షతో నంద్యాల పట్టణంలో కొలువు చేసియున్న "శ్రీశ్రీశ్రీ జగజ్జననీ దేవి" ప్రతిష్ఠా షోడశ వార్షికోత్సవం పూజలు కన్నుల విందుగా జరుగనున్నాయి.జగద్గురు శ్రీశ్రీశ్రీ హంపి విద్యారణ్య మహాసంస్థానం మైసూరు గణపతి సచ్చిదానంద స్వామి దత్తపీఠ ఆస్థాన సిద్ధాంతి కీ.శే. బ్ర?వే. తెలకపల్లి వేంకట వేంకటరమణ శర్మ (పెసరవాయి సిద్ధాంతి) ఆశీస్సులతో కందిమల్లయపల్లె శ్రీ ఈశ్వరీదేవి ఆలయ ప్రధాన ఆధ్వర్యులు ముత్తులూరు ఆంజనేయశర్మ, (మార్కాపురం) శిష్యుడు శ్రీదత్తాత్రేయశర్మ ఆధ్వర్యములో జరుగుతున్నాయి.06-03-2025 వ తేది గురువారం ఉదయం 8-00 గం? నుండి గణపతి పూజ, పుణ్యాహవాచనము, శాలాప్రవేశము ఋత్విగ్వరణములు మంటప పూజాదికము, కలశ స్థాపన, అమ్మవారికి అభిషేకము, మహామంగళహారతి. భక్తాదులందరూ చిన్న కలశం (కొత్త చెంబుతో) మంచి నీరు ఉదయం 6-00గం?ల నుండే తీసుకొని అమ్మవారి సన్నిధికి రావలయును. 100 గ్రాములు మంచి పసుపు, కుంకుమ (గోపురంమార్కుకలది) తెచ్చేది.సాయంత్రం: అగ్ని ప్రతిష్ఠాపన దీక్షా హెూమము- ప్రదోష పూజ.07-03-2025 వ తేది శుక్రవారం ఉదయం ప్రభాతపూజ శ్రీ జగజ్జననీఅమ్మవారికి సహస్ర కలశ క్షీరాభిషేకం మహామంగళహారతి. భక్తాదులు ఉదయం 6-00 గం?ల నుండే తమతమ ఇళ్లవద్ద నుండే ఆవుపాలు కలశాలలో తీసుకొని నేరుగా అమ్మవారి ఆలయానికి రావలయును.సాయంత్రం: ప్రదోష పూజ మంగళహారతి మరియు భక్తాదులు అన్నిరకముల పండ్లతో దండలు కట్టుకుని ఆలయానికి తీసుకొని రావలయును.08-03-2025 వ తేది శనివారం ఉదయం ప్రభాత పూజ సహస్రనామ కుంకుమార్చన మహామంగళహారతి. భక్తాదులు ఉదయం 6-00 గం? నుండి అన్నిరకముల పండ్లతో దండలు కట్టుకుని ఆలయానికి తీసుకొని రావలయును.సాయంత్రం: ప్రదోష పూజ మంగళహారతి.భక్తాదులు సాయంత్రం నుండి అన్నిరకముల కూరగాయలను దండలుగా కట్టి తీసుకొనిరావలయును.09-03-2025 వ తేది ఆదివారం ఉదయం ప్రభాత పూజ నవావరణ పూజా విధితో శ్రీచక్రార్చన- మహామంగళహారతి ఉదయం 6-00గం॥ల నుండి భక్తాదులుఅన్నిరకములకూరగాయలను దండలుగా కట్టి తీసుకొనిరావలయును.భక్తాదులు సాయంత్రం 4-00 గం॥ల నుండి అన్నిరకముల పూలదండలు శ్రీ అమ్మవారికి తీసుకొనిరావలయును.సాయంత్రం: ప్రదోష పూజ మంగళ హారతి 10-03-2025 వ తేది సోమవారం ఉదయం ప్రభాత పూజ, చండీహననము- బలిప్రదానము, పూర్ణాహుతి, భక్తాదులు ఉ? 6-00 గం?ల నుండి అన్ని రకముల పూలదండలు శ్రీ అమ్మవారికీ తీసుకొనిరావలయును.గండాదీపము: ఈ వార్షికోత్సవ దినములలో ఎవరికి వసతి అయిన రోజు వారు తమ తమ ఇండ్ల వద్ద నుండి శ్రీ అమ్మవారి సన్నిధికి గండాదీపము తీసుకొని రావలెను. మంచి కుంకుమ 100 గ్రా?ల ప్యాకెట్ పసుపు 50గ్రా?ల ప్యాకెట్ తీసుకొనిరావలెను.విన్నపము: స్త్రీ మూర్తులు సాంప్రదాయ దుస్తులతో, జడ పూర్తిగా చివరి కొసలవరకు అల్లుకుని మడిచి బ్యాండు వేసుకొని, నుదుట కుంకుమ బొట్టు లేదా తిలకం ధరించి (స్టిక్కర్లు అనుమతించబడవు) రెండు చేతులకు లక్ష్మీ ప్రదముగా మట్టి గాజులు కూడా ధరించి ఆలయంలో ప్రవేశించడం మన హిందూ ధర్మ సాంప్రదాయం. (లెగ్గిన్స్, జీన్స్, స్లీవ్స్, స్కర్ట్స్, మిడ్డీస్, నైటీలు, లాంగ్ ఫ్రాక్ మొ? దుస్తులు నిషేధం) పురుషులు సాంప్రదాయ దుస్తులతో కుంకుమ బొట్టు ధరించి పంచ, టవలు, ప్యాంటు, పట్టు, కుర్తా, పైజామాలతో ఆలయ



ప్రవేశం చేయవలెను. (నిక్కర్లు, బనియన్లు, షార్ట్స్ నైట్ ప్యాంటు, నైట్ షర్ట్, జీన్స్ అనుమతించబడవు.) అంతరాలయములో 07-03-2025 : 08-03-2025.అన్నిరకముల పండ్లను దండలుగా కట్టి తీసుకొనిరావచ్చును.08-03-2025, 09-03-2025 అన్నిరకముల కూరగాయలను దండలుగా కట్టి తీసుకొనిరావచ్చును.09-03-2025 సాయంత్రం నుండి 10-03-2025 సాయంత్రం వరకు అన్నిరకముల పూల దండలను తీసుకొనిరావచ్చును.విశ్వంలో సర్వజనుల ఆరోగ్య యోగ క్షేమాలు ముఖ్యమే. అలా ఆనందంగా వుండటం కోసం అన్ని ప్రార్థనాలయాల్లో జప, తప, హెూమ, అభిషేక, అర్చనలు, ధర్మధార్మిక పూజలు జరిగేలామేధావులు, సాధుసంతులు, రాజులు, అధికారులు, పెద్దలు తగిన జాగ్రత్తలో సాగేలా చర్యలు తీసుకోవాలన్నదే ధర్మ స్థాపన అని శ్రీ జగజ్జనని ఆలయ నిర్వాహకులు, నంద్యాల దుర్గా ఫ్రెండ్స్ యూనిట్ ప్రతినిధులు వివరించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టాం



**జిల్లాలో 69 సెంటర్లలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, నంది పత్రిక......ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలియజేశారు.గురువారం ఉదయం స్థానిక ఉస్మానియా కళాశాల లో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పొరపాట్లకు తావు లేకుండా



పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 1వ తేది శనివారం నుండి ప్రారంభమైన ఇంటర్ పరీక్షల కోసం 69 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షల్లో 45,325 (మొదటి సంవత్సరం 23,098, రెండవ సంవత్సరం 22,227) మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .. అదే విధంగా పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు..కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# నాగ ల్ గిద్ధలో బీజేపీ పార్టీ విజయోత్సవ ర్యాలీ

**- ఎమ్మెల్సీలు కొమురయ్య,అంజిరెడ్డి అభినందనలు.**

**స్థానిక ఎన్నికలో కమలం జెండా ఎగురవేస్తం**

నారాయణఖేడ్ మార్చ్/06/

నాకల్ గిద్ద మండల కేంద్రంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ జి నాగపూర్ ఆధ్వర్యంలో బసవేశ్వర్ సర్కిల్ నందు బీజేపీ పార్టీ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ శ్ అంజిరెడ్డి గెలిచిన సందర్భంగా నినాదాలు చేస్తూ టపాసులు కాల్చి విజయోత్సవ ర్యాలి చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు చెయ్యడం జరిగింది.

ఈ విజయోత్సవ ర్యాలీ కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నేతలు నగుసెట్టి పటేల్,దామర్ గిద్ధ బస్వరాజు, బి.జె.వై.యం కో ఆర్డినేటర్



బద్రినాథ్, బి.జె.వై.యం మండల అధ్యక్షుడు యం.రమేష్, సి.హ్యాచ్ బస్వరాజు,చెందర్, గుణవంత్ రావు పటేల్,అంజన్న,రాజు తదితరులు పాల్గొని విజయవంతం చేసినారు.

పల్లె వెలుగు
శుక్రవారం 07 మార్చి 2025

# మార్చి 8 నుండి తుడా టవర్స్ కి వేలంకు అన్ని ఏర్పాట్లు పూర్తి .






## తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 6**

తిరుపతి నగరంలోని అన్నమయ్య కూడలి వద్ద తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ నిర్మిస్తున్న తుడా టవర్స్ కి మార్చి 8 వ తేదీ నుండి వేలం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య తెలిపారు. గురువారం ఉదయం నిర్మాణంలో ఉన్న తుడా టవర్స్ ని ఇంజినీరింగ్ అధికారులతో పరిశీలించి, వేలం నిర్వహణపై తుడా కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడుతూ తిరుపతి నగరంలోని రాయలచెరువు రోడ్డులో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ తుడా టవర్స్ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా 3.6 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్నామని అన్నారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు 13 అంతస్థులలో తుడా టవర్స్ నిర్మాణం జరుగుతోందని అన్నారు. గ్రౌండ్, ఒకటవ అంతస్థుల్లో 27 దుకాణాలతో వాణిజ్య సముదాయాలు, రెండు, మూడు, నాలుగు అంతస్థులలో ఆఫీస్ ల వినియోగానికి, మిగిలిన అంతస్థుల్లో నివాస యోగ్యంగా 2,3,4 బెడ్ రూమ్ ఫ్లాట్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. నివసించేందుకు 230 ప్లాట్లు ఉంటాయని, అందులో 46 డబుల్ బెడ్ రూమ్స్, 152 ట్రిబుల్ బెడ్ రూమ్స్, 32 నాలుగు బెడ్ రూమ్స్ ఫ్లాట్స్ ఉంటాయని అన్నారు. మార్చి 8 వ తేదీ 2,3 అంతస్తులకు, 9వ తేదీ 4,5, అంతస్తులకు, 10 వ తేదీ 6, 7 అంతస్తులకు, 11 వ తేదీ 8,9 అంతస్తులకు, 12 వ తేదీ 10, 11 అంతస్తులకు ఉదయం 10 నుండి 1 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 గంటల వరకు వేలం నిర్వహిస్తామని అన్నారు. తుడా టవర్స్ నందు మోడల్ ఫ్లాట్, గ్యాలరీ ఏర్పాటు చేశామని చూడొచ్చని అన్నారు. ప్రైవేట్ నిర్మాణాలకు దీటుగా నాణ్యమైన మెటీరియల్ ఇందులో వినియోగించామని అన్నారు. ఈ



తుడా నగరంలో మధ్యలో ఉండడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ పరిశీలన, సమావేశంలో కార్యదర్శి వెంకటనారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్ర, తదితరులు ఉన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ మహా దేవాలయము శ్రీ మార్కండేయ, ద్వాజ, శిఖర మహెూత్సవము పాల్గొన్నజహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్



పల్లె వెలుగు మార్చ్/ 06/ నారాయణఖేడ్ నారాయణాఖేడ్ నియోజికవర్గం మున్సిపల్ మంగల్ పేట్ లో భక్త మార్కండేయ మహా దేవాలయము శ్రీ మార్కండేయ, ద్వాజ, శిఖర మహెూత్సవము లో ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, పీసీసీ సభ్యులు శంకరాయ్యస్వామి గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మెమంటో తో సన్మానించారు వారితో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్, మాజీ సర్పంచ్ శాంతయ్య స్వామి, సాయిబాబా, బీస్ వీరశెట్టి, షామాల సంగన్న, నర్సింలు తదితరులు కలరు




# రాష్ట్రం, కేంద్రం ,నిధులతో గ్రామఅభివృద్ధి కి కృషి చేస్తా



## నంద్యాల జిల్లా బిజెపి నాయకుడు అభిరుచి మధు

**దొర్నిపాడు మార్చి 6 పల్లె వెలుగు న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించే నిధులతో పాటు కేంద్రం నుండి వచ్చే నిధులు ద్వారా దొర్నిపాడు మండలంలోని బురారెడ్డి పల్లె గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నంద్యాల జిల్లా బిజెపి నాయకుడు అభిరుచి మధు అన్నారు, గురువారం గ్రామంలో గ్రామ పెద్దలు ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించే హాజరత్ సయ్యద్ మస్తాన్ వలి. దర్గా మహెూత్సవ కార్యక్రమానికి టిడిపి నాయకుడు న్యాయవాది కాకర్ల

రమేష్ చౌదరి ఆహ్వానం మేరకు గ్రామానికి విచ్చేసిన నంద్యాల జిల్లాబిజెపి అధ్యక్షుడు అభిరుచి మధుకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ కుల మతాల కుఅతీతంగా మస్తాన్ స్వామి ఉత్సవమ్ చేస్తాముఅన్నారు. ఈ గ్రామం లో ఒక మైనారిటీ కుటుంబం ఉందని, హిందువులు అంత కలిసి ఈ ఉత్సవం చేయడం మతాల ఐక్యతకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వ పరంగా వచ్చె కేంద్ర నిధులు తన స్వంత గ్రామం బుర్ర రెడ్డి పల్లె గ్రామానికి వచ్చేలా కృషి చేస్తాము అన్నారు. టీడీపీ నాయకుడు రమేష్ చౌదరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో బిజెపి, టీడీపీ, జనసేన పార్టీలు ఐకమత్యంగా ఉన్నాముఅన్నారు రాబోయే రోజుల్లో ఇలాగే కొనసాగి రాష్ట్ర ,గ్రామాల అభివృద్ధికి పాటుపడతామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు టిడిపి నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# బంధుమిత్రుల ఆశీస్సులతో 18వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు మిత్రమా..



అందరి ఆత్మీయులు మార్చి 7 న శ్రీ అలువాల సృజన ధనుంజయ గార్ల 18వ వివాహ వార్షికోత్సవ అభినందనల శుభాకాంక్షలతో మీ దాంపత్య జీవితం ఇలాగే కలకాలం చిలక గోరింకల వలె ఆదర్శప్రాయంగా ఉంటూ మీ జీవితాలు హాయిగా,సంతోషంగా,సంపూర్ణ ఆరోగ్యంగా సాగిపోవాలని నిండు నూరేళ్ళు ,,ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో , జీవితం తులతూగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇలాంటి పెళ్లి రోజులు ఇంకా ఎన్నో సంవత్సరాలుగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ పెళ్లిరోజు శుభాకాంక్షలు అన్నగారు. ఇట్లు బంధు మిత్రుల అభినందనలతో

# జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయం

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 6 ( నంది పత్రిక)**

తెలంగాణ స్టేట్ జర్నలిస్టుల యూనియన్ ( టీఎస్ జేయు) ములుగు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రాజు వర్ధన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో టీఎస్ జె యు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగోని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆదేశాల మేరకు

ములుగు జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు మిత్రులకు విధి నిర్వహణలో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా వార్త సేకరణలో భాగంగా ఎంతోమంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురవుతున్నారని వారి కుటుంబాలకు పెద్దదిక్కుగా ఉండాలని మంచి ఆలోచనతో టీఎస్ జేయు జర్నలిస్టులకు ఐదు లక్షల ప్రమాద బీమా చేయడం జరుగుతుంది. అందులో భాగంగా ములుగులో జర్నలిస్టుగా పనిచేస్తున్న తోటి మిత్రులు వీరమల్ల రామస్వామి అల్వాల ధనంజయ వీరికి ములుగు డిపిఆర్ఓ చేతుల మీదుగా ప్రమాద బీమా పాలసీ పత్రాలు అందజేయడం జరిగింది. టీఎస్ జేయు వారు వ్యక్తిగత ప్రమాద బీమా అందించడం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన వారు అవుతారని డి పి ఆర్ ఓ కొనియాడారు



# దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న ఎంసిపిఐ.

ఎంసిపిఐ కేంద్ర కమిటీ సభ్యుడు సింగతి సాంబయ్య

కేసముద్రం, మార్చి 06

దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో బలంగా ఉండి అనేక ప్రజా ఉద్యమాలతో ఎంసిపిఐ పనిచేస్తుందని ఎంసిపిఐ కేంద్ర కమిటీ సభ్యుడు సింగతి సాంబయ్య అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో గురువారం కందుకూరి రమేష్ అధ్యక్షతన ఎంసిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ కేంద్ర కమిటీ సభ్యుడు సింగతి సాంబయ్య మాట్లాడుతూ కామ్రేడ్ ఓంకార్, బి.ఎన్.రెడ్డి ఆశయాలను బలపరుస్తూ ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తున్నామని, రైతులపై తెచ్చిన మూడు ప్రమాదకర చట్టాలను ఉపసంహరించాలని, గత సంవత్సరం ఢిల్లీ వద్ద నిరసన దీక్ష చేపట్టామని తెలిపారు. రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించేంతవరకు ఢిల్లీలో పోరాటాలు చేశామని తెలిపారు. అయితే ఎంసిపిఐ(యు)లో ఉన్నవారు కొంతమంది ప్రజా ఉద్యమాలు నిర్మించలేని వారు తోటి వారిపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఒకపక్క ఐక్యత అంటూనే తోటి వారిపై విమర్శలు చేయడం, కనీస ఇంగితజ్ఞానం లేకుండా పోలీస్ స్టేషన్లో ప్రచారం కోసం కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఎవరో నిర్మించిన ఆఫీసులను ఆక్రమించి రిజిస్ట్రేషన్ వారిపైనే ఉన్నదని అశోక్ ముఠా, రవి ముఠాలను సృష్టించి, వాటితో వచ్చే కిరాయిలు నెలకు రెండు లక్షల రూపాయలను తీసుకుంటూ విలాసవంతమైన జీవితాలతో




ఇతరులపై బురద చల్లుతున్నారని అరోపించారు. మరోసారి ఎంసిపిఐ నాయకుల జోలికొస్తే మీ బండారం మొత్తం ప్రజల ముందు బట్టబయలు చేస్తామని, ఇక మీ అవినీతి, అక్రమాలను బయట పెట్టేందుకు మీ వెంటే పడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బానోతు లాలు, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి మరిపెల్లి మొగిలి, ఎఐసిటియు జిల్లా అధ్యక్షురాలు ఇరుపు ప్రియాంక, ఏఐసిటియు జిల్లా కమిటీ సభ్యుడు జాటోత్ బిచ్యా నాయక్, ఉల్లి ప్రతాప్, దయ్యాల కుమార్, ఉల్లి రాజేశ్వరరావు, సపావట్ లింబ, జి బాలు, సట్ల వెంకన్న, మరిపెల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నల్గురు మట్కా నిర్వాహకులు అరెస్ట్



**తాడిపత్రి (అనంతపురం జిల్లా ) :** తాడిపత్రి లో మట్కా నిర్వహిస్తుంట్లు సమాచారం అందకున్న పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. బస్టాండ్ పార్కింగ్ వద్ద సీఐ సాయి ప్రసాద్ తన సిబ్బంది కలిసి దాడులు నిర్వహించగా నలుగురు వ్యక్తులను అదుపులో తీసుకొన్నారు. వారి వద్ద నుంచి రూ 30,000 లను సీజ్ చేశారు. మరియు మణికంఠ, కొండమ నాయుడు, పుల్లయ్య, ఆదినారాయణ పై కేసు నమోదు చేశారు.

## విద్యార్థులకు పోలీసుల విధులపై అవగాహన



**అనంతపురం అర్బన్ (పల్లెవెలుగు దిన )మార్చ్ 6 :** అనంతపూర్ జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని కొన్ని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ గురువారం నిర్వహించారు. పోలీసుల విధుల పై పోలీసుల అవగాహన కల్పించారు. విధుల్లో ఉపయోగించే పరికరాలను ప్రదర్శించి వాటి గురించి వివరించారు పోక్సో యాక్ట్, ర్యాగింగ్, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

## మైనంపల్లి యువసేన అధ్యక్షులు బాలరాజు యాదవ్



**మల్కాజ్గిరి మార్చి 06 :** మైనంపల్లి యువసేన అధ్యక్షులు బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో మా దేవుడు మీరేనయ్యా ఇంటింటా మైనంపల్లి 2025 క్యాలండర్ మాజీ ఎమ్మెల్యే మల్కాజిగిరి మైనంపల్లి హన్మంతరావు చేతుల మీదుగా మా దేవుడు మీరే నయ్యా క్యాలండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్ బికే శ్రీను మద్ది అగమయ్య కొలుపుల అనిల్ మోటికే శేఖర్ మరియు సీనియర్ నాయకులు తరితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యకరమైన నవ సమాజం నిర్మిద్దాం



- భావితరాలకు ఉజ్వల బంగారు బాటలేద్దాం
- కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు

**మేడ్చల్ మార్చి 06::** రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడుకొమ్మ ప్రేమ్ సాగర్ యాదవ్ మాట్లాడుతూ రైతు ఐదేళు భూమిలో బురదలో పెట్టుతనే మనము ఐదేళ్లు నోట్లో పెట్టుకుంటున్నామని రైతు చెమటూర్చి కష్టపడి పండిస్తేనే మనము తింటున్నామని అలాంటి రైతుకు ప్రతి ఒక్కరు మద్దతుగా ఉంటూ ఏదో ఒక విధంగా సహాయ సహకారాలు అందించాలని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ అన్నారు. రైతుకు ప్రభుత్వం కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందియాలని వాళ్లను లాభసాయక వ్యవసాయానికి తోడ్పడుతూ దళారులను పూర్తిగా అరికట్టి రైతు పండించిన పంటకు రైతే గిట్టుబాటు ధర నిర్ణయించు కునే వెసలబాటు కల్పించాలి వారికి మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలి మంచి ఆరోగ్యకరమైన పంటలు పండిస్తే గిట్టుబాటు ధర రాకుంటే వాటికి ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఏదో ఒక విధంగా సహాయము అందించాలని తెలిపారు. రైతు సంక్షేమ సేవా సంఘం రైతులకు మద్దతు తెలుపుతుంది అని రైతు కూడా అన్ని రకాల పంటలు పండించాలని తెలిపారు. రైతులు కూడా పంట మార్పిడి చేస్తూ అన్ని విధాల పంటలు పండించడానికి ముందుకు రావాలి ఆరోగ్యకరమైన లాభదాయకమైన పంటలను పండిస్తూ సమాజా ఆరోగ్యము కాపాడాలని రైతు సంక్షేమ సేవ సంఘం రైతులకు సూచనలు చేస్తూ అన్నం తినే ప్రతి వ్యక్తి అన్నం పెట్టే రైతుకు అండగా ఉండాలి రసాయనక ఎరువులు హైబ్రిడ్ పంటలు పూర్తిగా తగ్గించి సేంద్రియ వ్యవసాయం ద్వారా పాత పంటలు పండించడానికి రైతులు ముందుకు రావాలి అని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ రైతులకు సూచనలు చేశారు ఆహారంతోనే ఆరోగ్యమని అందరూ గ్రహించి ముందుకు రావాలని కోరారు.

## వివాహామహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 6 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఈరోజు భూపాలపల్లిలో జరిగిన ఎన్ హెచ్ ఆర్ సి స్టేట్ సోషల్ మీడియా సభ్యుడు (నిజం), ఖాసింపల్లి గ్రామానికి చెందిన నారం వేణు - సాయిప్రియ ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను శతమానం భవతి అని, దీర్ఘ సుమంగళీ భవః అని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోటగిరి సతీష్ గౌడ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శిల్పాక నరేష్, పట్టణ అధ్యక్షులు రాధాకృష్ణ, మండల అధ్యక్షులు సమ్మయ్య, జాలిగపు కుమారస్వామి, సదానందం, వేణు మిత్రబృందం ఉప్పుల రాజు, సిరిబొమ్మల రాజు, అట్కాపురం సతీష్, అఖిలేష్ గుప్తా, దుడ్డేల నరేష్, సోషల్ మీడియా టీం కొడారి గణేష్ యాదవ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఆయుష్మాన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో హైస్కూల్లో మెడికల్ క్యాంపు



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 6 ( :** 9 వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ములుగు ఆయుష్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో మల్లంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో మెడికల్ క్యాంపు నిర్వహించడమైనది. మరియు యోగా లో మెడిటేషన్, ఆసనాలు, హెల్త్ డైట్ పై ఓరియంటేషన్ క్లాస్ ఇవ్వడం జరిగింది.

మరియు సన్ స్ట్రోక్ ప్రివెన్షన్ గురించి కూడా వివరించడమైనది. ఇందులో భాగంగా ములుగు డిపిఎం చంద్ర గారు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య ఫార్మసిస్ట్ ఉష , యోగా ఇన్స్టక్టర్ రామకృష్ణ హెడ్మాస్టర్ మరియు మిగతా స్కూల్ టీచర్స్ మొత్తం112 మంది పిల్లలు పాల్గొన్నారు.



Tamannaah



## రోషన్ కొత్త మూవీ

శతాధిక చిత్రాల కథానాయకుడు శ్రీకాంత్ తన కుమారుడు రోషన్ సినీకెరీర్ కోసం అద్భుత ప్రణాళికలు రచించారు. నిర్మలా కాన్వెంట్ సినిమాతో కెరీర్ ప్రారంభించిన రోషన్ ఆ తర్వాత పెళ్లి సందడిలో నటించాడు. ఈ రెండు సినిమాల్లో అతడి ఛామింగ్ లుక్స్, డ్యాషింగ్ యాటిట్యూడ్, నటన ఫ్యాన్స్ కు నచ్చాయి. ముఖ్యంగా టాలీవుడ్ లో మహేష్ తర్వాత అంత ఛామ్ ఉన్న కథానాయకుడిగాను రోషన్ కి గాళ్స్ లో ఫాలోయింగ్ ఉంది. అతడు నటించే ప్రతి సినిమాతో పరిణతి ని చూపాల్సి ఉంటుంది. ప్రస్తుతం రోషన్ కెరీర్ గురించి శ్రీకాంత్ పెద్ద ప్లానింగ్స్ తో ఉన్నారని సమాచారం. ఇప్పటికే వైజయంతి మూవీస్ లో స్పోర్ట్స్ డ్రామా చాంపియన్స్ కోసం శ్రమిస్తున్న రోషన్, తదుపరి లింగుస్వామితో సినిమా చేయడానికి ఒప్పందం చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమాని చాలా తక్కువ సమయంలో పూర్తి చేసేలా ప్లాన్ చేసారు. రోషన్ తో సినిమాని పూర్తి చేసి తన మహాభారత్ ప్రాజెక్ట్ కోసం లింగుస్వామి ప్రణాళికలను సిద్ధం చేయాల్సి ఉంటుంది. అలాగే రోషన్ వరుస సినిమాలతో క్షణం తీరిక లేనంత బిజీ కానున్నాడని తెలిసింది. తెలుగులో నలుగురు దర్శకులు క్యూలో ఉన్నారు.. కొన్ని కథలు ఫైనల్ అవుతున్నట్టు తెలిసింది. వీటి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. రోషన్ నటించిన క్రీడా నేపథ్య సినిమా చాంపియన్స్ ఈ ఏడాది విడుదల కానుంది.




## నల్ల కోకలో మిల్కీ బ్యూటీ

అసలే మిల్కీ అందం.. ఆపై కొంటె చూపుల బాణాలు విసురుతోంది. అలా ఏటవాలుగా వెనక్కి చూస్తూ, నల్ల కోక సొగసును, సన్నజాజి నడుమును ఆవిష్కరిస్తోంది. ఆల్ బ్లాక్ లో మిల్కీ షైనీ లుక్స్ మతులు చెడగొడుతున్నాయి. ప్రియుడు విజయ్ వర్మ నుంచి బ్రేకప్ అయిందని వార్తలు వస్తున్న నేపథ్యంలో యూత్ ని డైవర్ట్ చేయడానికే ఈ ఫోటోషూట్ అని భావించాల్సి ఉంటుంది. తనదైన అందం, రూపలావణ్యంతో రెండు దశాబ్ధాల కెరీర్ ని సునాయాసంగా లాగించేసింది తమన్నా. జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసగా అవకాశాలు అందుకునే ప్రతిభావనిగా నిరూపించుకుంది. మిల్కీ అందం ప్రస్తుతం తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో నటిస్తోంది. మూడు చోట్లా మూడు ముక్కలాటలో ఆరితేరిపోయింది. మరోవైపు వెబ్ సిరీస్ లలోను అవకాశాలు అందుకుంటూ ఓటీటీ క్వీన్ గా సత్తా చాటుతోంది. తమన్నా నటించిన ఓదెలా 2 విడుదలకు సిద్ధమైన సంగతి తెలిసిందే. ఈ సినిమాని ప్రమోట్ చేయడంలో తమన్నా స్పీడ్ గా ఉంది. ఇటీవలే టీజర్ విడుదలై ఆకట్టుకుంది. దైవ శక్తి గురించిన చిత్రం ఓదేలా2. తమన్నా ఇటీవల ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో స్నానాదులు ఆచరించి, అనంతరం పూజల్లో తరించిన ఫోటోలు వైరల్ అయ్యాయి. వీలున్న ప్రతి వేదికపైనా తమన్నా టీమ్ ఓదెలా 2 కి ప్రచారం కల్పిస్తోంది.

Meenakshi Chaudhary

## మీనాక్షి అందం.. లోకమంతా దాసోహం

మీనాక్షి చౌదరి... ప్రస్తుతం టాలీవుడ్ తెరపై శరవేగంగా దూసుకుపోతున్న హీరోయిన్.. వరుస సినిమాలో హిట్ జోష్ లో ఉన్న ఆమెకు వరుస ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి . డెంటిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన మీనాక్షి ఆ తర్వాత మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. ఫెమినా మిస్ ఇండియా గా విజయం సాధించి సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది మీనాక్షి చౌదరి. మొదట ఓ హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత ఇచ్చట వాహనములు నిలపరాదు అనే సినిమాతో టాలీవుడ్ ఆడియెన్స్ ను పలకరించింది. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో నటించినప్పటికీ పెద్దగా క్రేజ్ రాలేదు. అయితే 2024 మీనాక్షి కెరీర్ లో మర్చిపోలేని సంవత్సరం అని చెప్పవచ్చు. ఎందుకంటే గతేడాది ఆమె నటించిన ఆరు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో మహేష్ బాబుతో గుంటూరు కారం, దుల్కర్ సల్మాన్ తో లక్కీ భాస్కర్, దళపతి విజయ్ తో గోట్ వంటి సూపర్ హిట్ సినిమాలున్నాయి. ఇక ఈ పొంగల్ కు సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మరో బ్లాక్ బస్టర్ హిట్ ను ఖాతాలో వేసుకుంది అందాల తార. ఇక మీనాక్షి త్వరలో అనగనగా ఒక రాజు సినిమాతో రానుంది. మరో రెండూ సినిమాలు ఆమె చేతిలో ఉన్నాయని సమాచారం. ఇక తన అభిమానుల కోసం సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు ఫోటోలు పెడుతు వారిని అలరిస్తున్నది. తాజాగా ఆమె చేసిన ఫోటో షూట్ అందర్ని ఆకట్టుకుంటున్నది.



## మాకు ఏ 'ట్యాగ్'లు వద్దు

### ప్రత్యేక బిరుదులతో పిలవొద్దంటున్న తమిళ స్టార్స్



సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో స్టార్స్ క్రేజ్ పెరిగిందంటే వారి ఇమేజ్ తగ్గట్టు ఏదో ఒక ట్యాగ్ తగిలించేస్తుంటారు. థియేటర్స్ లో స్క్రీన్ మీద ట్యాగ్ పడిందంటే ఇక అభిమానుల గోల అంతా ఇంతా కాదు. ఒకప్పుడు హీరోలకి మాత్రమే ట్యాగులు ఉండేవి. కాని ఇప్పుడు అలా కాదు హీరోయిన్స్, దర్శకులకి కూడా ట్యాగులు ఇచ్చేస్తున్నారు. మన టాలీవుడ్‌లో చూస్తే హీరోలకి మెగాస్టార్, పవర్ స్టార్, సూపర్ స్టార్, గ్లోబర్ స్టార్, ఐకాన్ స్టార్, నేచురల్ స్టార్ అబ్బో ఇలా ఎన్నో ట్యాగులు ఇచ్చేశారు. ఇక బాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ ఏ ఇండస్ట్రీ అయిన సరే హీరో, హీరోయిన్స్ పేరు ముందు ట్యాగ్ తప్పనిసరి అయింది. అయితే స్టార్స్ తమ పేర్ల కంటే వారి ట్యాగ్స్‌తోనే అభిమానుల మదిలో నిలిచిపోతారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కాకపోతే ఈ మధ్య కొందరు స్టార్స్ ఈ ట్యాగ్‌లని పక్కన పెట్టమని కోరుతున్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయాలలోకి వచ్చాక పవర్ స్టార్ అని తనని పిలవొద్దని పదే పదే వేడుకోవడం మనం చూశాం. ఇక తమిళనాట అయితే బిరుదులు, స్పెషల్ ట్యాగ్స్ ఏమి వద్దంటూ స్టార్స్ బాయ్ కాట్ చేస్తున్నారు. మా పేరుతోనే పిలవాలని ప్రత్యేక బిరుదులు మాకు వద్దని వేడుకుంటున్నారు. రీసెంట్‌గా నయనతార తన పేరు ముందు లేడి సూపర్ స్టార్ ట్యాగ్ తగిలించవద్దని కోరింది. 'జవాన్' సినిమాతో బాలీవుడ్ లో కూడా తన సత్తాని చూపించిన నయన్‌ని ఉత్తరాది వారు సైతం 'లేడీ సూపర్ స్టార్' అనడం చేస్తున్నారట. దీంతో నయనతార నా పేరు ముందు అలాంటివి ఏవి పెట్టొద్దంటూ ఓపెన్ లెటర్ రిలీజ్ చేసింది. తనని నయనతార అని పిలవడమే సంతోషంగా ఉంటుందని తెలియజేసింది. అంతకు ముందు తమిళ స్టార్ హీరో కమల్ హాసన్ సైతం ఇదే రిక్వెస్ట్ చేశాడు. సాధారణంగా కమల్‌ని 'ఉలగనాయగన్' , లోకనాయుడు, విశ్వనటుడు అంటూ సంబోధిస్తారు. తనను ఎవరూ అల పిలవకూడదని కమల్ రిక్వెస్ట్ చేశారు. తమిళ స్టార్ హీరో అజిత్ కూడా తన పేరుకు ముందు 'తల అని కాదల్ మన్నన్' అని యాడ్ చేయొద్దంటూ రిక్వెస్ట్ చేశాడు. ఇలా తమిళ్ స్టార్స్ ఒక్కొక్కరు బిరుదులను బాయ్ కాట్ చేస్తుండడం చర్చనీయాంశంగా మారింది.




## హ్యాపీ బర్త్‌డే జాన్వీ

### RC16 టీం ప్రత్యేకంగా విషెస్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ RC16 పై భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్ కొత్త అవతారం లో కనిపించనున్నాడు. శ్రీకాంత్ నటవారసుడు బిగ్ ప్లానింగ్స్ ఇక ఈ చిత్రానికి సంబంధించిన స్టార్ క్యాస్ట్ కూడా భారీగా ఉండనుందని తెలుస్తోంది. జాన్వీ కపూర్ ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందించగా, సినిమాటోగ్రఫీకి రత్నవేలు పనిచేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ కలిసి నిర్మిస్తున్న ఇక ఇవాళ బర్త్‌డే సందర్భంగా జాన్వీకి RC16 టీం ప్రత్యేకంగా విషెస్ చెప్పింది. సినిమా షూటింగ్ స్పాట్ లో కాకుండా, చేతిలో మేక పిల్లను పట్టుకొని ఉన్న స్టన్నింగ్ లుక్‌లో జాన్వీ ఉన్న ఫోటోని విడుదల చేశారు. ఆమె క్యూట్ ఎక్స్‌ప్రెషన్, ట్రెడిషనల్ లుక్ చూసిన అభిమానులు ఫిదా అయ్యారు. షూటింగ్ కి సంబంధం లేని ఈ లుక్ ని చూస్తే, జాన్వీ RC16 లో చాలా అందంగా అల్లరిగా కనిపించనుంది. ఇటీవల ఎన్టీఆర్ దేవర లో నటించి బిగ్ హిట్ అందుకున్న జాన్వీ, ఇప్పుడు రామ్ చరణ్ సినిమాలోనూ అదే రేంజ్ లో మరో కమర్షియల్ హిట్ కొట్టాలని చూస్తోంది.







# చాంపియన్స్ ఎవరు?

## రోహిత్ ఊపు కొనసాగించాలి

### కనీసం 25 ఓవర్లు క్రీజ్‌లో ఉండాలి

- ఇటీవల కాలంలో భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోతున్న కెప్టెన్
- ధాటిగా ఇన్నింగ్స్ ఆరంభిస్తున్నా అదే ఊపు కొనసాగించడంలో వైఫల్యం
- రెండేళ్లుగా రోహిత్ శర్మ ఆట ఇలాగే ఉంటోందన్న గవాస్కర్



ఇటీవల కాలంలో టీమిం డియా కెప్టెన్ రోహిత్ శర్మ ఆటతీరులో నిలకడ లోపించింది. అందుకు గణాంకాలే సాక్ష్యం. హిట్ మ్యాన్ ఇన్నింగ్స్ దూకుడుగానే ఆరంభిస్తున్నా... ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోతున్నాడు. ఈ విషయంలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఏమంటున్నాడో చూడండి. రోహిత్ శర్మ 25 పరుగులతో సరిపెట్టుకోవడం కాదు, 25 ఓవర్ల పాటు క్రీజులో ఉండేందుకు ప్రయత్నించాలి అంటూ కీలక సూచన చేశాడు. రోహిత్ శర్మ క్రీజులో ఉంటే టీమిండియా 25 ఓవర్లకే 200 వరకు స్కోరు చేయగలదని, తద్వారా ఆ తర్వాత వచ్చే బ్యాట్స్ మెన్ ధాటిగా ఆడేందుకు వీలవుతుందని గవాస్కర్ వివరించాడు. కానీ, గత రెండేళ్లుగా రోహిత్ శర్మ ఆట పడుతూ లేస్తూ అన్నట్టుగా సాగుతోందని, ఇప్పటికీ అతడి ఆటతీరులో మార్పు రావడంలేదని విమర్శించాడు. ఏవో కొన్ని మ్యాచ్ ల్లో సక్సెస్ అవుతున్నప్పటికీ, అతడి నైపుణ్యానికి మచ్చుతునక అనదగ్గ ఇన్నింగ్స్ లు మాత్రం రావడం లేదని అభిప్రాయ పడ్డాడు. ఏ బ్యాట్స్ మన్ అయినా 2530 పరుగులు చేసి సంతృప్తి చెందగలడా... రోహిత్ కు కూడా ఇది వర్తిస్తుంది... అని పేర్కొన్నాడు. రోహిత్ తొలి ఏడెనిమిది ఓవర్లలో అవుట్ కాకుండా చూసుకోవాలని, కనీసం సగం ఓవర్ల వరకైనా క్రీజులో ఉంటే టీమిండియా కుసానుకూల ఫలితం లభిస్తుందని అన్నాడు.

## భారత్,కివీస్ మధ్య రివెంజ్ టైమ్

- 25 ఏళ్ల క్రితం కివీస్ చేతిలో టీమిండియా ఓటమి
- ఇప్పుడు రివెంజ్‌కు దొరికిన చాన్స్
- 9న దుబాయ్ వేదికగా మరోసారి ఢీ అంటున్న ఇరు జట్లు
- వరుస విజయాలతో దూకుడుమీదున్న రోహిత్ సేన
- బ్యాటింగ్, ఫీల్డింగ్‌లో అద్భుత ప్రదర్శన చేస్తున్న కివీస్
- ఇరు జట్ల మధ్య హోరాహోరాగా సాగనున్న పోరు..
- ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానులు

**దుబాయ్,** చాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ మార్చి 9వ తేదీన దుబాయ్ వేదికగా భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగనుంది. ఇక, ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా, కివీస్ మధ్య జరిగబోయే పోరు చాలా ప్రత్యేకమైనది అని చెప్పాలి. ఎందుకం టే, సరిగ్గా 25 సంవత్సరాల తర్వాత ఈ రెండు జట్లు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లో ఒకదానికొకటి పోటీ పడబోతున్నాయి. అయితే, వాస్తవానికి 8 టీమ్స్ మధ్య జరిగే ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ 1998లో స్టార్ట్ అయింది. ఈ టోర్నమెంట్ ప్రతి నాలుగేళ్లకు ఒకసారి నిర్వహించనున్నారు. కానీ, కరోనా దెబ్బకి ఈ టోర్నమెంట్ 2017 నుంచి ఇప్పటి వరకు జరగలేదు. కానీ, ఇప్పుడు 8 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో టీమిండియా 25 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్ జట్టును ఎదుర్కోబోతోంది.




**ఈసారి భారత్‌దే విజయం?..** అయితే, టీమిండియా, న్యూజిలాండ్ మధ్య ఇప్పటి వరకు 118 వన్డే మ్యాచ్‌లు జరిగాయి. అందులో భారత్ 60 మ్యాచ్‌ల్లో గెలిచవగా, కివీస్ 50 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది. మరోవైపు, ఇరు జట్ల మధ్య జరిగిన చివరి 6 వన్డేల్లో రోహిత్ సేననే పై చేయి సాధించింది . అంటే, ఫైనల్ మ్యాచ్ లో కూడా టీమిండియా విజయం సాధిస్తుందని భావిస్తున్నారు. కాగా, ఇరు జట్ల మధ్య జరిగే హోరాహోరా పోరు కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**అప్పట్లో కివీస్‌దే విజయం..** ఇక, చాంపియన్స్ ట్రోఫీలో భారత్, న్యూజిలాండ్ మధ్య ఒకే ఒక్క మ్యాచ్ 2000 సంవత్సరంలో జర గ్గా.. ఆ ఎడిషన్ ఫైనల్‌లో ఇరు జట్లు పోటీపడ్డాయి. ఆ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 264 రన్స్ చేసింది. ఈ టార్గెట్‌ని ఇంకా రెండు బంతులు మిగిలి ఉండగానే 4 వికెట్లు తేడాతో గెలవడమే కాకుండా.. చాంపియన్‌గా నిలిచింది కివీస్. అనంతరం ఈ టోర్నమెంట్‌లో రెండు జట్ల మధ్య ఎలాంటి మ్యాచ్ కూడా జరగలేదు. అయితే, ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత మరోసారి దుబాయ్‌లో జరగబోయే ఫైనల్‌లో భారత్ న్యూజిలాండ్ తలపడబోతున్నాయి.

## ఆ విషయాన్ని పట్టించుకోం

### న్యూజిలాండ్ స్టార్ కేన్ విలియమన్స్

**చాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత్ తమ మ్యాచులన్నింటినీ దుబాయ్‌లోని ఒకే పిచ్ పై ఆడటంతో ప్రయోజనం పొందుతోందని వస్తోన్న వాదనలను తాను పట్టించుకోనని అన్నాడు న్యూజిలాండ్ స్టార్ కేన్ విలియమన్స్. ఇలాంటి అంశాలు కేవలం ఆటలో ఓ భాగం మాత్రమే అని, వాటిని ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదని అన్నాడు. ఈ విషయంపై తమ జట్టు పెద్దగా దృష్టి సారించదని చెప్పాడు. ఇది తమ పరిధిలో లేని విషయమని పేర్కొన్నాడు. వేదిక ఏదైనా, పరిస్థితి ఏదైనా.. తమ జట్టు బాగా రాణించాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. అయితే భారత్ ఏ పరిస్థితులోనైనా తమకు ప్రమాదంగా మారే అవకాశం ఉందని చెప్పకొచ్చాడు.**

### ఏదైనా జరగొచ్చు..

"నిజమే పిచ్ కండిషన్స్ చాలా భిన్నంగా ఉంటాయి. అయితే ఏ టోర్నమెంట్‌లోనైనా, పరిస్థితులు కాస్త మారుతూ ఉండటం సహజం. మేము ఫైనల్ మ్యాచ్ ను భారత్ పై ఆడటం మంచి విషయం. టీమిండియా అద్భుతమైన జట్టు. నిజంగా చాలా బాగా ఆడుతోంది. అందుకే ఫైనల్ మ్యాచ్ నుంచి మేం కొన్ని పాఠాలు నేర్చుకోవడానికి ప్రయత్నించడం ముఖ్యం. గుర్తుపెట్టుకోండి.. ఈ తుది పోరులో ఏదైనా జరగొచ్చు. ఈ ఆఖరి మ్యాచ్ కచ్చితంగా మంచి అనుభూతిని ఇవ్వడంతో పాటు గొప్ప మ్యాచ్ గా నిలిచిపోతుందని భావిస్తున్నాను. " అని విలియమ్సన్ అన్నాడు.

### ఈ రెండు మూడు రోజుల్లో..

" మా ఫోకస్ నెక్స్ మ్యాచ్ పైనే (దుబాయ్‌లో భారత్‌తో). మ్యాచ్ ఎక్కడ జరుగుతోంది, ప్రత్యర్థి ఎవరనేది మ్యాచ్ లో కీలక అంశాలు. ఇప్పటికే మేం భారత్ పై అక్కడ పిచ్ పై ఆడాము. పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. కాబట్టి మేం అక్కడి అంశాలను దృష్టిలో తీసుకుని ఈ రెండు మూడు రోజుల్లో వాటిపై మరింత స్పష్టతకు వస్తాము. ఫైనల్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం." అని కేన్ వెల్లడించాడు.



## పాపం పాకిస్తాన్

### భారత్ దెబ్బకు ఖాళీగా మారిన స్టేడియాలు!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ పాకిస్తాన్ జట్టుకు, PCBకు తీవ్ర నిరాశను మిగిల్చింది. లీగ్ దశలోనే నిష్క్రమించిన పాక్ జట్టుతో స్టేడియాల్లో ప్రేక్షకుల రాక తగ్గి, టోర్నీ నిర్వహణ భారంగా మారింది. వర్షం కారణంగా మూడు కీలక మ్యాచ్‌లు రద్దవ్వడంతో ప్రసారదారులు, స్పాన్సర్లు నష్టపోయి PCBపై ఒత్తిడి పెంచారు. అంతేకాదు, భారత్ ఫైనల్‌కు చేరడంతో లాహోర్‌లో ఫైనల్ మ్యాచ్ నిర్వహించే అవకాశం కూడా కోల్పోవడం పాక్ అభిమానులను తీవ్ర నిరాశలోకి నెట్టింది.

### పీసీబీకి భారం..

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కు ఆతిథ్యమిచ్చిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (PCB) భారీ ఇబ్బందులు ఎదుర్కొంటోంది. లీగ్ దశలో ఒక్క విజయం కూడా సాధించకుండానే పాకిస్థాన్ జట్టు టోర్నమెంట్ నుండి నిష్క్రమించడంతో, టోర్నీ నిర్వహణ PCBకి భారం అయింది. ముఖ్యంగా, పాకిస్థాన్ జట్టు లేకుండా జరుగుతున్న మ్యాచ్‌లకు ప్రేక్షకుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో, సౌతాఫ్రికా వర్సెస్ న్యూజిలాండ్ సెమీ ఫైనల్‌కు ప్రేక్షకులను ఆకర్షించేందుకు PCB ఓ వినూత్న ఆఫర్ ప్రకటించింది. మ్యాచ్‌కు హాజరయ్యే ప్రేక్షకులకు ఇఫ్తార్ విందును అందజేయాలని నిర్ణయించింది. ఇందులో డేట్స్, జ్యూస్, మినీ పిజ్జా వంటి తినుబండారాలను ఉంచారు. ప్రస్తుతం రంజాన్ ఉపవాస సమయం కావడంతో, ఈ నిర్ణయం తీసుకున్న PCB, వీటిని సాయంత్రం 6 గంటలకు మ్యాచ్ వీక్షించేందుకు వచ్చిన ప్రేక్షకులకు అందజేసింది. అయితే, ఈ వ్యూహంతోనూ స్టేడియానికి ప్రేక్షకుల రాక ఆశించిన స్థాయిలో లేకపోవడం PCBకి మరో ఎదురుదెబ్బగా మారింది.



### తీవ్ర నిరాశలో పాక్ అభిమానులు..

మరోవైపు, టీమిండియా ఫైనల్‌కు చేరడంతో, తుది పోరును దుబాయ్‌లో నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారత్ పాకిస్థాన్‌లో ఆడడానికి అంగీకరించకపోవడంతో టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే, లీగ్ దశలోనే పాకిస్థాన్ నిష్క్రమించడంతో పాటు, భారత్ ఫైనల్‌కు చేరడం పాక్ అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. టీమిండియా కాకుండా మరో జట్టు ఫైనల్ చేరి ఉంటే, లాహోర్‌లో ఫైనల్‌ను నిర్వహించే అవకాశం ఉండేది. కానీ, 29 ఏళ్ల తర్వాత తమ దేశంలో జరుగుతున్న ఐసీసీ టోర్నీ ఫైనల్ మ్యాచ్‌ను నిర్వహించుకునే అవకాశాన్ని కూడా పాక్ కోల్పోయింది.

### బ్రాడ్ కాస్టర్లకు భారీ నష్టాలు..

ఇక మరో ప్రధాన సమస్య, లీగ్ దశలో మూడు కీలక మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దవ్వడం. దీని వల్ల బ్రాడ్‌కాస్టర్లకు భారీ నష్టాలు వాటిల్లాయి. స్పాన్సర్లు, బ్రాడ్‌కాస్టర్లు తమ నష్టపరిహారాన్ని చెల్లించాలని PCBపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నిర్వహణ పాక్ క్రికెట్ బోర్డుకు మరింత ఆర్థిక సమస్యలను తెచ్చిపెట్టినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

### ఇకెట్ల అమ్మకాలపై తీవ్ర ప్రభావం..

ఈ టోర్నమెంట్ ద్వారా భారీగా ఆదాయం వచ్చే అవకాశం ఉందని భావించిన PCB, పాకిస్థాన్ జట్టు ముందడుగు వేసి కనీసం సెమీ ఫైనల్ చేరుతుందనే నమ్మకంతో ఉంది. అయితే, అనూహ్యంగా జట్టు ప్రదర్శన తీవ్రంగా నిరాశపరచడంతో వారి వ్యూహాలు తలకిందులయ్యాయి. ప్రత్యేకంగా, భారత్‌తో జరిగిన మ్యాచ్ లో పాకిస్థాన్ ఓటమి అనంతరం అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్టేడియంలలో భారీగా ఖాళీలు ఉండటమే కాకుండా, టిక్కెట్ల అమ్మకాలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. పాకిస్థాన్ క్రికెట్ చరిత్రలో ఇదొక అతి పెద్ద నిరాశగా నిలిచింది.

### పీసీబీపై ఒత్తిడి..

ఇకపోతే, PCB ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో, ఈ టోర్నమెంట్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. ముఖ్యంగా, పాక్ జట్టు తొందరగా నిష్క్రమించడంతో స్పాన్సర్లు, ప్రసారదారులు భారీ నష్టాల్లోకి వెళ్లారు. ఇప్పుడు, ఈ నష్టాలను భర్తీ చేయాలని PCBపై ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు, భారత్‌పాకిస్తాన్ మ్యాచ్‌లు ఎప్పుడూ హైప్ క్రియేట్ చేయడంతో, పాక్ జట్టు సూపర్ ఫోర్ లేదా సెమీస్ చేరకపోవడం టోర్నమెంట్ ఆదాయాన్ని తగ్గించే ప్రధాన కారణంగా మారింది. మొత్తం మీద, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నిర్వహణ పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు పెద్ద సమస్యగా మారిందని చెప్పొచ్చు.





# హైదర్ నగర్ డివిజన్ పరిధిలో కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

న్యూస్ శేరిలింగంపల్లి :
హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ కార్యాలయం ను ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ప్రారంభించిన హైదర్ నగర్ డివిజన్ గౌరవ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాసరావు , వారితో పాటు యువజన నాయకులు డి. నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



GOVERNMENT OF TELANGANA STATE
POLICE DEPARTMENT

Office of the
Jt. Commissioner of Police
Traffic, Cyberabad

No. 20 /T2/Jt.CP-Tr/Cyb/2025
Date: 06 .03.2025.

TRAFFIC ADVISORY

Traffic Advisory in view of BHEL junction work and commissioning the shifting of the Phase-II 1500 mm PSC pipeline with new MS pipeline along the National Highway at BHEL has to be taken up to avoid inconvenience to the commuters on 07th and 08th march, 2025 under the limits of RC Puram traffic PS. So to take up the above works 48 hours shut down is required on MWSS Phase-II WTP and 1500 mm dia PSC pumping main from Kalabgoor to Hydernagar. All commuters are requested to follow the traffic diversion points for 2 days from 07.03.2025 to 08.03.2025.

To facilitate free flow of traffic, certain measures to regulate traffic at various places/ junctions/roads need to be taken. This notice serves to inform that, Congestion is expected at the following routes.

The following traffic advisory issued for the convenience of the general public.

TRAFFIC DIVERSION POINTS:

| S. No | Effected Route | Alternate Routes | Time period |
|---|---|---|---|
| 1 | Patancheruvu to Chandanagar | Traffic Coming from Patancheruvu will be diverted to New BHEL flyover - straight to Chandanagar | Round the clock |
| 2 | Patancheruvu to Lingampally-Nallagandla | Traffic Coming from Patancheruvu should use Service road at BHEL Flyover - Right turn at the CMR Shopping Mall – Underpass - Right Turn – Lingampally-Nallagandla | Round the clock |
| 3 | Lingampally to Chandanagar | Traffic Coming from Lingampally to Chandanagar will be diverted to BHEL Circle- Zaheerabad Busstop - Ashoknagar U Turn - BHEL Flyover - Chandanagar | Round the clock |
| 4 | Ameenpur to Chandanagar | Traffic Coming from Ameenpur to Chandanagar will be diverted at Sridevi theatre - Right Turn - BHEL X Road - Chandanagar | Round the clock |

Hence, the general public are requested to plan your travel accordingly and co-operate with Traffic Police in ensuring free flow of traffic.

Jt. Commissioner of Police,
Traffic, Cyberabad.

Copy to:
1. SHORC-PuramTraffic PS, Cyberabadfor necessary action.
2. ACP Kukatpally Traffic Division, Cyberabad to ensure compliance.
3. DCP Traffic, MadhapurZone, Cyberabad for favor of information.
4. Inspector, Traffic Command & Control Center, Cyberabad for circulation in official website & Social Media accounts.
5. PRO, Cyberabad for circulation to both print & Electronic Media and FM station,for wi[illegible] the benefit of Public.
6. SCSC, for circulation among the IT Companies for information.
7. Commissioner of Police, Cyberabad for favour of information.

## శేరిలింగంపల్లి ఏరియా భేల్ సెంటర్ లో ట్రాఫిక్ నియంత్రణ రూల్స్ మార్పు

/ శేరిలింగంపల్లి :
భేల్ జంక్షన్ పరిసర ప్రాంతాలలో నూతన పైప్ లైన్ నిర్మాణం జరుగుతున్నందున వివిధ మార్గాలలో ట్రాఫిక్ నియంత్రణ క్రమభద్దెకరించి నట్లు అధికారులు తెలిపారు.
ఈ క్రింది రహదారులలో ఆంక్షలు విధించి ట్రాఫిక్ కు అంతరాయము కలగకుండా చేస్తున్నారు. 1) పఠాన్ చెరువు నుంచి చందానగర్
2) పఠాన్ చెరువు నుంచి లింగంపల్లి – నల్లగండ్ల
3) లింగంపల్లి తో చందానగర్
4) అమీన్ పూర్ నుంచి చందానగర్

# ఆధునికరించిన పాత సీఎం క్యాంప్ ఆఫీస్ ని స్టేట్ గెస్ట్ హౌస్ గా ప్రారంభోత్సవం





## -కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ప్రభుత్వ ప్రతినిధులు

మార్చ్ 06, న్యూస్ / హైదరాబాద్ :

బేగంపేటలోని ప్రజా భవన్ ఆవరణలో గత కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం క్యాంపు ఆఫీసుగా వినియోగించిన భవనాన్ని ఆధునీకరించి స్టేట్ గెస్ట్ హౌస్ గా గురువారం రోజు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వంలోని అధికారులు, వేరే రాష్ట్రాల నుంచి వచ్చే అతిధులకు, విదేశాల నుంచి వచ్చే అతిథులకు ఆతిథ్యం ఇవ్వడం కోసం ఈ స్టేట్ గెస్ట్ హౌస్ ని వినియోగంలోకి తేవడం జరిగింది. వేరే రాష్ట్రాల నుంచి వచ్చే అతిథిల కోసం హెూటళ్లలో గదులు కేటాయించి ప్రజాధనం వృధా చేయకుండా స్టేట్ గెస్ట్ హౌస్ ను వినియోగిస్తాం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చే అతిథులకు ఫైవ్ స్టార్ హెూటల్స్ లో స్టే లు ఇచ్చి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేసింది అని మాకు ఆడంబారాల కన్న అవసరాలు తీరడం ముఖ్యం, ప్రజాధనాన్ని ఒక్క రూపాయి వృధాగా పోనివ్వం అని అన్నారు. స్టేట్ గెస్ట్ హౌస్ భవన ప్రారంభోత్సవంలో సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, జీఏడీ సెక్రటరీ రఘునందన్ రావు, ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు, ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగేశ్వర్ జ్యోతిర్లింగ ఆలయ సందర్శనలో టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ జాతీయ ఐఎన్టీయూసీ నాయకులు రాంబాగ్ ప్రకాష్ గౌడ్ కుటుంబం



మార్చ్ 06, న్యూస్ :
టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ జాతీయ ఐఎన్టీయూసీ నాయకులు రాంబాగ్ ప్రకాష్ గౌడ్ కుటుంబ సమేతంగా ప్రముఖ పుణ్యక్షేత్రాల సందర్శనలో ఉన్నారు ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి గుజరాత్ రాష్ట్రంలోని శ్రీ నాగేశ్వర్ జ్యోతిర్లింగ ఆలయం దర్శించుకున్నారు.

# పలు వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించిన పట్నం సునీతా మహేందర్ రెడ్డి





మార్చ్ 06,న్యూస్ / హైదరాబాద్ :
హైదరాబాదు లోని ఆనంద కన్వెన్షన్ లో గురువారం ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత కుమారుడు సాయి ప్రభు, సౌమ్య వివావం వైభవంగా జరిగింది. ఈ వివాహానికి మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్, జడ్పీ మాజీ చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం హైదరాబాద్ గోల్కొండ రీసర్ట్ లో జక్కిడి అనురాధ, నారాయణ రెడ్డి దంపతుల కూతురు లక్ష్మి నిహా, రాహుల్ రెడ్డి వివాహానికి సునీత హాజరై వధూవరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మాజీ జడ్పీటిసి శోభ, పెద్దేముల్ మాజీ వైస్ ఎంపీపీ మధులత, నాయకులు నర్మదారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కొలన్ బాల్ రెడ్డి, జ్యోతి రావిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన పట్నం మహేందర్ రెడ్డి



మార్చ్ 06, న్యూస్ / తాండూర్ :

తాండూర్ పట్టణం గ్రీన్ సిటీ లోని ఎ1 మొబైల్స్ ఖలేద్ తండ్రి నెహ్మత్ భాయ్ మరణించిన విషయం తెలుకొని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి గురువారం రోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, సిద్రాల శ్రీనివాస్, అబ్దుల్ ఖవి, ఆదాం ఖాన్, షాజీబ్ మరియు తదితరులు పాల్గొన్నారు.